# కమనీయం రామయ్య కళ్యాణం



2లో...

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయి ద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 11, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు




ముఖ్యమంత్రి ప్రకటనతో ఏజన్సీలో సందడి

అటవీహక్కుల చట్ట పరిధిలోనే లబ్దిదారుల ఎంపిక

కేంద్ర ప్రభుత్వ పెద్దల డేగకన్ను

ఎఫ్‌సి-22 నిబంధనలు అనివార్యమంటున్న నిపుణులు

# ముంచుకొస్తున్న.. ముహూర్తం

**పోడు పట్టాల పంపిణీకి శరవేగంగా ఏర్పాట్లు**

2లో..

**అశ్వారావుపేట-ప్రభాతవార్త** ఎన్నేళ్ళగానో ఎదురు చూస్తున్న సుముహూర్తం రానేవస్తున్నది. ఈనెలాఖరుకల్లా అర్హులైన పోడుసాగు దారులకు పట్టాలిస్తా మని స్వయంగా ముఖ్యమంత్రి కెసిఆరే., అసెంబ్లీలో ప్రకటించేశారు. పట్టా సర్టిఫికెట్లే కాదు.., రైతుబంధు పథకంతో పాటు విద్యుత్ ఇత్యాది వ్యవసాయావసర మౌలిక సదుపాయాలూ అందిస్తా మన్నారు. ఆ మేరకు యంత్రాంగం వేగంగా ఏర్పాట్లు చేస్తున్నది. రెవెన్యూ-అటవీ-పంచాయతీరాజ్-విద్యుత్-గిరిజనాభివృద్ధి విభాగాలు సంయుక్తం గా కలెక్టరేట్‌లో సమావేశాలు నిర్వహిస్తు న్నారు. మంచిచెడులన్నీ సమీక్షిస్తూ మార్గ దర్శకాలను సిద్ధం చేస్తున్నారు. సిఎం ప్రకటన మేరకు ప్రకటిత తేదీకల్లా ఈ మహత్కార్యం పూర్తికావడం దాదాపు



2 లో..

# ఫిరాయింపు ఎమ్మెల్యేలను ప్రజాకోర్టులో ఉరితీయాలి

వారిపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలి

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కల్వకుంట్ల కుటుంబం

కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

రామ్‌రెడ్డి కుటుంబానికి రాజకీయంగా గొప్ప గౌరవాన్ని అందిస్తాం

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్

బయ్యారంలో ఉక్కు పరిశ్రమను నిర్మిస్తాం

కొత్త లింగాల బహిరంగ సభలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి



**కామేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ః** కాంగ్రెస్ పార్టీలో గెలిచి పార్టీ శ్రేణులు, ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసి పార్టీ పిరాయింపులకు పాల్పడిన 12మంది ఎమ్మెల్యేలను ప్రజా కోర్టులో ఉరితీయాలని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి శుక్రవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్ రోడ్డులో దివంగత మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి విగ్రహ సెంటర్‌లో



4లో...

# అట్టహాసంగా ప్రారంభమైన శ్రీనృసింహ యాగం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :* అహోబిలమఠం వేదికగా శ్రీనృసింహా సేవా వాహిని ఆధ్వర్యంలో లోక క్షేమం కోరుతూ అంగరంగవైభవంగా శ్రీనృసింహా యాగాన్ని సంస్థ వ్యవస్థాపకులు కృష్ణచైతన్య స్వామి ఆధ్వర్యంలో వందలమంది నృసింహా దీక్షాపరులు మరియు భక్తులతో కలిసి ప్రారంభించారు.



16లో...

# 16న జాబ్‌మేళా

**-ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రు**

**భద్రాచలం, ప్రభాతవార్త :** ఐటిడిఏ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ, యువత పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బి ఫార్మసీ, ఐటిఐ, డిప్లొమా, బిటెక్ చదివి 18 సం॥ నుండి 30 సం॥ వయసు గల నిరుద్యోగ గిరిజన యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 16న జాబ్ మేళా నిర్వహిస్తున్నాట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు.



9లో...

# రెండు వేర్వేరు ఘటనల్లో అగ్నిప్రమాదం

**-సుమారు రూ.8 లక్షల ఆస్తి నష్టం**

# ముంచుకొస్తున్న ముహూర్తం

(మొదటి పేజీ తరువాయి..)

ఖాయం. ఈ పర్యవసానంతో ఏజన్సీలో పండుగ వాతావరణం నెలకొన్నది. 2005–జాతీయ అటవీ హక్కుల చట్టంలోని నిబంధనలకు లోబడి మాత్రమే ఈ లబ్ధిదారుల ఎంపిక తదనుగుణంగా పోడు పట్టాల పంపిణీ ఉంటుందనే విషయాన్ని ప్రత్యేకంగా చెప ఎక్కర్లేదు. ఈ ఆంక్షలతోనే..,ప్రస్తుతం పోడు ఆధారిత గిరిజన కుటుంబాల్లో "ఖేదం–మోదం" రెండూ వ్యక్తమ వుతున్నాయి. లబ్ధిపొందినవారు సంబరాలు చేసుకుంటుంటే.., చట్ట నిబంధనలకు అర్హులు కానివారు మాత్రం డీలాపడిపోతున్నారు. ఈవిషయంలో నూరు శాతం మేలుచేసే అవకాశం ఏ రాష్ట్రానికీ లేనట్లే. ఏజన్సీలో పండుగవాతావరణం నెలకొన్నది. 2005–జాతీయ అటవీహక్కుల చట్టంలోని నిబంధనలకు లోబడి మాత్రమే ఈ లబ్ధిదారుల ఎంపిక తదనుగుణంగా పోడు పట్టాల పంపిణీ ఉంటుందనే విషయాన్ని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ ఆంక్షలతోనే.., ప్రస్తుతం పోడు ఆధారిత గిరిజన కుటుంబాల్లో "ఖేదం–మోదం" రెండూ వ్యక్తమవు తున్నాయి. లబ్ధిపొందినవారు సంబరాలు చేసుకుంటుంటే..,చట్ట నిబంధనలకు అర్హులు కానివారు మాత్రం డీలాపడిపోతున్నారు. ఈవిషయంలో నూరుశాతం మేలుచేసే అవకాశం ఏ రాష్ట్రానికీ లేనట్లే.

అసంతృప్తిని చల్లార్చే మార్గం కనిపించడంలేదు :


తాజా పోడు పట్టాల జారీ అనేది బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతిష్ఠని తెచ్చిపెడుతుందనడంలో సందేహం లేదు. అదే సమయంలో పట్టాలకు నోచుకోనివారిని ఏవిధంగా సముదాయిస్తారనేది కూడా ఇప్పుడు అందరినీ తొలుస్తున్న ప్రశ్న. జాతీయ అటవీ హక్కుల చట్టం–2005 కి లోబడి మాత్రమే పోడుపట్టాల అర్హుల్ని ఎంపిక చేస్తారని ఇప్పటికి చాలాసార్లు చెప్పుకున్నాం. ఇందులో కటాఫ్ తేదీ పెట్టారు. ఈ తేదీకిముందుగా గిరిజనులైతే కనీసం ఒక తరం, గిరిజనేతరులైతే గరిష్ఠంగా మూడు తరాలపాటు, పోడుసాగుపై ఆధారపడి జీవిస్తుంటేనే..,పోడుపట్టాలకు అర్హులౌతారనే విషయం కూడా అందరికీ తెలిసిందే. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిబంధనకు లోబడి మాత్రమే పట్టాలు సిద్ధం చేస్తున్నది. ఇక్కడే సమస్య ఉత్పన్నమవుతుంది. నిజానికి ఇందులో అర్హులు (చట్టం ప్రకారం) 10శాతం ఉంటే..,అనర్హులు 90శాతం ఉన్నారు. సర్కార్ ఏమీచేయలేని పరిస్థితి. ఉదాహరణకు అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గాన్ని తీసుకుంటే..,పోడు పట్టాల కోసం 11000 ల దరఖాస్తులు రాగా..,ఇందులో కేవలం 10శాతం మాత్రమే నిజమైన అర్హులున్నట్లు తెలుస్తున్నది. ఇంకా స్పష్టంగా అర్థం కావాలంటే అశ్వారావుపేట మండలంలో 24 గ్రామ పంచాయతీల పరిధిలో (తత్తిమా 6 పంచాయతీలు దమ్మపేట అటవీరేంజిలో ఉన్నాయి) 4444 మంది దరఖాస్తులు పెట్టుకుంటే, 150మంది మాత్రమే అర్హత సాధించారు. ప్రతీచోటా ఇదే పరిస్థితి. ఈనెలాఖరుకి పట్టాల పంపిణీ పూర్తవుతుంది. అటవీహక్కుల చట్టనిబంధనల మేరకు మాత్రమే పట్టాలు జారీ అవుతాయి. 80నుంచి90శాతం మంది అనర్హులుగా మిగిలిపోతారు. వీరందరికీ రాష్ట్ర సర్కార్ ఏదైనా వెసులుబాటు కల్పించాలన్నా..,కేంద్ర ప్రభుత్వ అటవీ నియమాలు ఆటంకాలుగా ఉన్నాయి. ఏమాత్రం వీలుకాదు. "ఫారెస్ట్ కన్సర్వేషన్ రూల్స్–2022" ముల్లుకర్ర సిద్ధంగా ఉన్నది. తన పేద గిరిజనులకు చట్టాలను కాదని ఏదైనా కాస్త మేలుచేద్దామన్నా అవకాశమే లేకుండా పోయింది. అసలు పోడుభూముల సంగతి దేవుడెరుగు..,ఈ రూల్స్ వల్ల ఏజన్సీలో గిరిజనుల పురోగతికే ప్రమాదం వాటిల్లబోతున్నదంటూ జాతీయస్థాయిలో అప్పుడే ఉద్యమాలు మొదలయ్యాయి.

ఏమిటీ కన్సర్వేషన్ రూల్స్ ?

ఫారెస్ట్‌కన్సర్వేషన్ ఏక్ట్ (ఎఫ్‌సిఎ)–1998 అనే మనకొక చట్టం ఉన్నది. జాతీయస్థాయిలో అటవీ సంరక్షణకోసం అందులో ఎన్నో మార్గదర్శకాలను పొందుపరిచారు. ఐతే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం దీనిలో అనేక సవరణలు తీసుకొచ్చి, ఈ చట్టం స్వరూపాన్ని–లక్ష్యాన్నే మార్చేశారనే ఆందోళనలు దేశవ్యాప్తంగా మొదలయ్యాయి. 28.06.2022 తేదీన ఆ పాత చట్టానికి మరో ఆకారం తెచ్చి దీన్ని ఫారెస్ట్ కన్సర్వేషన్ రూల్స్(ఎఫ్‌సి)–2022 అని నామకరణం చేశారు. అసలు ఎఫ్‌సిఐ నిర్దేశిస్తున్నదేమంటే, దేశంలో షెడ్యూల్డ్ ప్రాంతాలుగా డిక్లేర్ చేయబడిన చోట్ల అడవుల సంరక్షణకు పెద్దపీట వేయలని. ఎక్కడైనా అడవులను తీసివేయాల్సిన పరిస్థితి వస్తే..,అంటే ఏదేని భారీ పరిశ్రమో లేదా ఇంకేదైనా అభివృద్ధికోసమో "డి–ఫారెస్టయిజేషన్" చేయాల్సి వచ్చే సందర్భాల్లో అందుకు అవసరమైన అనుమతుల అంశంలో ఆ చట్టం కఠినతర నిబంధనలు విధించింది. అటవీభూముల్ని అటవేతర అవసరాలకు ఎట్టిపరిస్థితుల్లోనూ వినియోగించరాదని అందులో కరాకండిగా చెప్పారు. కానీ 2022 ఎఫ్‌సి సవరణ ప్రకారం కనుక చూస్తే అవన్నీ దాదాపు తీసేసినట్లేననే ఆందోళనలను పెల్లుబుకుతున్నాయి. ఎఫ్‌సి రూల్స్ 2022–అండర్‌సబ్‌సెక్షన్ క్లాజ్–బి(2) ఆఫ్‌సబ్‌రూల్ 6 ఆఫ్ 9 ద్వారా అనేక మార్పులు చేయబడ్డాయి. ఎవరైనా బడా పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు పెట్టాలన్నా, లేదా ఇంకేదైనా పెద్దఎత్తున అభివృద్ధి చేపట్టాలన్నా..,అందుకు ఆయా రాష్ట్రప్రభుత్వాల ఆమోదమో, "పెసా" కమిటీల తీర్మానాలో ఏవీ అవసరం లేదని ఈ రూల్స్ వెసులుబాటు ఇస్తున్నాయి. ఎఫ్‌ఆర్ నిబంధనలేకాదు, మినిస్ట్రీఆఫ్ ఎన్విరాన్‌మెంటు ఫారెస్ట్ అండ్ క్లయిమేట్ ఛేంజెస్ (ఎంఓఇఎఫ్‌సిసి వారి ఆంక్షలతో పాటుగా గిరిజన సంక్షేమానికి ఉపయుక్తమయ్యే 2002–2004–2014–2017 సంవత్సరాల్లో రూపొందించిన సమస్త నియమాల్లోని ఏ అంశం కూడా..,ప్రస్తుత "డి–ఫారెస్టయిజేషన్" ప్రక్రియకు ఆటంకం కారాదని ఈ 2022 కన్సర్వేషన్ రూల్స్‌లో బల్లగుద్ది చెప్పడంతో..,అటవీ ప్రాంతాల్లోని గిరిజన సహజ న్యాయసూత్రాలు, వారి హక్కులకు భంగం వాటిల్లబోతున్నదంటూ..,ఇప్పటికే ఒడిసా రాష్ట్రంలో గిరిజన సంఘాలు ఆందోళనలు మొదలెట్టాయి. ఇంతకీ దీన్నిక్కడ ఎందుకు ప్రస్తావించాల్సి వస్తున్నదంటే.,2005–జాతీయ అటవీహక్కుల్లోని నిబంధనలకు అర్హులు కానివారికి సయితం, రాష్ట్ర ప్రభుత్వం ఏదయినా జాలితలచి న్యాయం చేయాలన్నా.,ఎఫ్‌సిరూల్స్–2022 అనేది అడ్డుపడుతుంది. ఎట్టిపరిస్థితుల్లోనూ రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో వేలుపెట్టే అవకాశమే లేదు. పైగా ఏ రాష్ట్రమైనా స్వతంత్రించి నిర్ణయం తీసుకుంటుందేమోనని, సెంట్రల్ రిజర్వ్ ఫారెస్ట్ నిఘాకళ్ళు నిరంతరం పర్యవేక్షిస్తున్నాయట.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలను ప్రజాకోర్టులో ఉరితీయాలి

(మొదటి పేజీ తరువాయి..)



శుక్రవరం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పార్టీ పిరాయింపులకు పాల్పడిన 12మంది ఎమ్మెల్యేలపై ఉద్వేగపూరతంగా ప్రసంగించారు. దొరగడిలో గడ్డి మేయటానికి వారు వెళ్ళారని ఆరోపించారు. పార్టీకి, ప్రజలకు ద్రోహం చేసిన ఎమ్మెల్యేలను జీవితాంతం ఎమ్మెల్యేలుగా గెలవకుండా తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వారిపై సీబీఐ విచారణ తక్షణమే నిర్వహించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేసీఆర్ సర్కారును ఎన్నికలలో బొందపెట్టాలని, నీతి, నిజాయితీ విలువుల కోసం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియకు ఏఐసీసీ, టీపీసీసీలతో కొట్లాడి మరీ టికెట్ ఇప్పిస్తే పార్టీకి ప్రజలకు ద్రోహం చేసి పక్క పార్టీకి వెళ్ళటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలలో ఆమెను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రజలను మోసగించిన 12మంది ఎమ్మెల్యేల శవయాత్రలను కూడా నిర్వహించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని బతికించాలని ఎందుకు కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఎంతైనా ఉందన్నారు. కాంగ్రెష్ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలకు కమ్యూనిస్టులు కూడా కలిసి రావాలని కోరారు. బీజేపీ బిఆర్ఎస్‌పార్టీలు కుమ్మక్కు రాజకీయాలను అడుగడుగునా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ 2024 జనవరి 1న అధికారంలోకి రాష్ట్రంలో వస్తుందని ధీమాను వ్యక్తం చేశారు. కాంగ్రెషన పార్టీ అదికారంలోకి రాగానే ఉచిత విద్యుత్‌ను పటిష్టంగా అమలు చేస్తామని, విద్యుత్ కోతలను, ఏసీడీ చార్జీలను ఎత్తివేస్తామన్నారు. రైతు రుణాలు మాపీ చేస్తామని, పోడు భూములకు పట్టాలిస్తామని, ప్రతి పేదవానికి ఇల్లు నిర్మిస్తామని అన్నారు. రూ. 2లక్షల రైతు రుణమాఫీతో పాటు 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను కూడా భర్తీ చేస్తామన్నారు. పోడు భూముల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు. సాగదారులందరికి పట్టాలు అందజేస్తామన్నారు. 4దశాబ్దాల పాటు ఏజన్సీ ప్రాంతంలో పార్టీ శ్రేణులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న రామ్‌రెడ్డి కుటుంబానికి రాజకీయంగా గొప్ప గౌరవాన్ని ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, చరణ్‌రెడ్డిల సేవలను ఎన్నటికి మరువమని అన్నారు. రామ్‌రెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉండటంతో పాటు రాజకీయంగా గొప్ప గౌరవాన్ని అందించి దివంగత మంత్రి రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డికి అంకితం చేస్తామన్నారు. ఈ సభలో జిల్లా కాంగ్రెష్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ మల్లు రవి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ్‌రెడ్డి కృష్ణారెడ్డి, రామ్‌రెడ్డి చరణ్‌రెడ్డి, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, డా॥ భూక్యా రామచంద్రనాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా లచ్చతండా నుండి కొత్త లింగాల వరకు రేవంత్‌రెడ్డి నిర్వహించిన పాదయాత్రకు శ్రేణ/లతో పాటు అభిమానులు, ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. రేవంత్ పొన్నెకల్లు విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతులతో కలిసి విద్యుత్ సమస్యల పరిష్కారానికై గంటన్నర సేపు దర్నా నిర్వహించారు. గత కార్మికులు, మంచి కార్మికులు, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యాత్ర విజయవంతం కావడంతో కాంగ్రెస్‌కు కంచుకోట అయిన కామేపల్లి మండలంలో పార్టీ శ్రేణులు, అభిమానుల్లో ఉత్సాహం, ఉత్తేజం రెట్టింపు దశలో నెలకొంది.





# కమనీయం .. రమణీయం రామయ్య కళ్యాణం

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

# సన్ రైజర్స్ హైస్కూల్‌లో ఫుడ్ ఫెస్టివల్

## ఫౌష్టికాహారంతో ప్రతి ఒక్కరికి ఆరోగ్యం

## డిఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య

**ములుగు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ములుగ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని సన్ రైజర్స్ హైస్కూల్‌లో శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ పెట్టెం రాజు ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు తయారు చేసిన వంటలను ఆయన రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్య నియమాలను పాటించాలని తెలిపారు. అలాగే పౌష్టికాహారం తీసుకోవాలని, రుచికరమైన, శుచికరమైన భోజనం తినాలని సూచించారు. కాగా విద్యార్థులు తమ నైపుణ్యాలతో వివిధ రకాల వంటకాలను తయారు చేయడం, పండ్లతో వివిధ రకాల ఆకృతులను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బలుగూరి జనార్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలోనే మోడల్ కాలేజీగా నిర్మిస్తా

## -జన్మనిచ్చిన పురిటిగడ్డ రుణం తీర్చుకుంటా -నేను చేసిన అభివృద్ధిని సీఎం కేసీఆర్‌కు శ్వేతపత్రం అందిస్తా

### -కళాశాల శంకుస్థాపనలో ఎంపీ పార్థసారథిరెడ్డి





**సత్తుపల్లి, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:**
ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ఎక్కడా లేని విధంగా సకల సౌకర్యాలతో అన్ని హంగులతో జిల్లాలోనే ఓ మోడల్ కాలేజీగా నిర్మిస్తానని ప్రముఖ వ్యాపార వేత్త, హెట్రో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, రాజ్య సభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. వేంసూరు మండలం కందుకూరు గ్రామంలో తనకు జన్మనిచ్చినటువంటి ఈ పురిటిగడ్డ మీద మండలంలోని విద్యార్థులు కళాశాల చదువులకు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను నా సొంత ఖర్చులతో జూనియర్ కళాశాల నిర్మాణ పనులు చే పట్టడం జరిగిందన్నారు. శుక్రవారం కాలేజీకి నిర్మాణానికి ఆయన చేతుల మీదుగా భూమిపూజ చేయడం జరిగింది. గ్రామంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం ఎదురు చూడకుండా తన సొంత నిధులతో తన మాతృమూర్తి స్వర్గీయ బండి సోమ కాంతం పేరుతో జిల్లాలోనే ఓ మోడల్ జూనియర్ కళాశాలగా నిర్మించ తలపెట్టినట్లు ఈ సందర్భంగా ఆయన అన్నారు. పుట్టి పెరిగిన తన మాతృ స్థలమైన కందుకూరులో జూనియర్ కళాశాలను అత్యంత ఆధునిక సౌకర్యాలతో నిర్మించి తను పుట్టిన పురిటిగడ్డ రుణం కొంతలో కొంతైనా తీర్చుకోవడానికి భగవంతుడు ఈ అవకాశం ఇచ్చాడని ఆయన అన్నారు. శ్రీ షిర్డీ సాయి బాబా వార్షికోత్సవం రోజున ఈ బృహోత్తరమైన ఈ కార్యక్రమాన్ని నాకు జన్మనిచ్చిన స్వగ్రామంలో ఈ కార్యక్రమాన్ని నా చేతుల మీదుగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆయన ఈసందర్భంగా అన్నారు. తాను చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి నాకు రాజ్యసభ సీటు ఇచ్చినందుకు పదవీ కాలంలో తాను ప్రజల కోసం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఓ శ్వేత పత్రం రూపేనా సీఎం కేసీఆర్‌కు అందజేస్తానని ఈ సందర్భంగా అన్నారు. మారుమూల గ్రామమైన కందుకూరులో వ్యాపార వేత్తగా దేశ విదేశాలలో పేరు పొందినందుకు మీ స్వగ్రామంలో జూనియర్ కళాశాల నిర్మించాలని పార్థసాథిరెడ్డికి పలు సార్లు తన దృష్టికి తీసుకెళ్లాలని ఆ కళ ఇప్పటికి నెరవేరిందని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూనియర్ కళాశాల సగ్రామంలో తన మాతృమూర్తి స్వర్గీయ బండి సోమ కాంతం పేరుతో సొంత ఖర్చులతో నిర్మించడానికి ముందుకు వచ్చిన ఎంపీ బండి పార్థసారథిరెడ్డిని ఈ సందదర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభినందించారు. ఈ కార్యమ్రంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్ బూరుగు నాగేశ్వరరావు, ఎంపీటీసీ భూలక్ష్మి, జి ల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పభాకర్‌రెడ్డి, ఎం. వెంకటరెడ్డి, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావూరిశ్రీనివాసరావు, ఎండివో వీరేశం,అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ నగర్‌లో వైద్య శిబిరం



**సత్తుపల్లి, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:**
ప్రజలందరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని 8వ వార్డు కౌన్సిలర్ చాంద్‌పాషా అన్నారు. శుక్రవారం ఎస్‌సిసిఎల్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ నగర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి వచ్చన ప్రజలకు బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. దగ్గు, జలుబు జ్వరంతో సీజనల్ వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఆస్తమా డయేరియా వంటి వాటిని గుర్తించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు ఎల్. అనుదీప్ మాట్లాడుతూ సింగరేణి ప్రభావిత గ్రామాలలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చే యడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వీర్ల సరోజిని, రాహుల్, అలీం, తడికమళ్ల ప్రకాష్‌రావు, నడ్డి ఆనందరావు, మదీనా పాషా, ఓసీ డిస్పెన్సరీ స్టాఫ్ నర్సులు ఈశ్వరమ్మ, శ్రీధరణి, అశోక్, చందన పాల్గొన్నారు.

## పంచాయతీలో పనులు పరిశీలించిన అధికారుల బృందం



**సత్తుపల్లి, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:**
సత్తుపల్లి మండలం, చెరుకుపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన నీటి వనరుల పనులను జాతీయ జన వనరుల సంఘం అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్. రవీంధర్ మరియు జాతీయ జనవరుల కమిషన్ సైన్సిస్ట్ బీకె. మెహంతా లు శుక్రవారం పనులు పరిశీలించారు. పంచాయతీలోని చెరువు పూడికతీత పనులు, అగ్రి కల్చర్ పనులు, ఆర్టీ కల్చర్ పనులు, వరి పంటలు, ఊట కుండలు, ఫారం పనులు, పల్లె ప్రకృతి వనాలు తదితర పనులను పై అధికారుల బృంధం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్ సభాషిణి, వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, ఎంపీవో కృష్ణ, ఏపీవో బాబురావు, సర్పంచ్ ఇర్ప లలిత, టెక్నికల్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు



**వైరా, ఫిబ్రవరి10,ప్రభాతవార్త:**
వైరా నియోజకవర్గ కేంద్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వైరాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులో రెండో రోజు రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షా శిబిరాన్ని పలు రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి జర్నలిస్టులకు తమ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇళ్ళ స్థలాల కేటాయింపులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిసునఉతందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు గడుస్తున్నా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీలు నేటికి నెరవేరలేదని అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యేకు నాలుగేళ్ళుగా వినతిపత్రాలు అందిస్తున్న నేటి వరకు ఇళ్ళ స్థలాలు సమస్యలను పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఇళ్ళ స్థలాలు కేటాయించేంత వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వైరా జర్నలిస్టులు, రాజకీయ పార్టీల నాయకులు మాలోతు రాందాస్‌నాయక్, విజయబాయి, రాష్ట్ర మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైఎస్ఆర్‌సిపి నాయకులు రాములునాయక్, ప్రసాద్, సిపిఎం జిల్లా నాయకులు బొంతు రాంబాబు, సుధాకర్, సిపిఐ నాయకులు గోపాలరావు, బిఎస్పీ నాయకులు, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మహాశివరాత్రి ఉత్సవాల వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



**పెనుబల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని శ్రీ నీలాద్రీశ్వరస్వామి వారి దేవస్థానంలో మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన గోడ పోస్టర్లను శుక్రవారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ పాకాల వెంకట రమణ, చైర్మన్ పసుమర్తి వెంకటేశ్వరరావు, మానుకోట సత్యనారాయణ, ట్రస్ట్ బోర్డు సభ్యులతో పాటు సత్తుపల్లి మున్సిపాలిటి చైర్మన్ కూసంపూడి మహేష్, టీఆర్ఎస్ నాయకులు షేక్ రఫి తదితరులు పాల్గొన్నారు.

## వెంగన్నపేటలో కంటి వెలుగు కార్యక్రమం



**తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**
మండల పరిధిలోని వెంగన్నపేట గ్రామపంచాయితీలో శుక్రవారం గ్రామ సర్పంచ్ బండారు ఏడుకొండలు అధ్యక్షతన నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిటిసి కొమ్మినేని ప్రభాకర్‌రావు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు ఉప సర్పంచ్ అనుమోలు వంశీకృష్ణ, ప్రభుత్వ వైద్యాధికారి బండారి శ్రీనివాస్, సూపర్‌వైజర్ రాజేశ్వరి, పంచాయితీ కార్యదర్శి నున్నా చంద్రశేఖర్, వైద్యసిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ బడ్జెట్ ప్రతులు దగ్ధం

**తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**



వ్యవసాయ రంగానికి బడ్జెట్లో ప్రాధాన్యత తగ్గించారని మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో గురువారం రాత్రి బడ్జెట్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి1న కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగంకు భారీ కోత విధించిందని అన్నారు. ప్రధానంగా ఎరువులు సబ్సిడి రూ. 50 వేల కోట్లు తగ్గించిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు సూరంపల్లి గోపాలరావు, నాయుడు అప్పారావు, మోదుగు వెంకటి, ఎండి. సాలాదం, కొండపల్లి రామారావు, అనంతోజు కృష్ణమాచారి, జంగా కృష్ణారెడ్డి, మతలాపురం సత్యం తదితరులు పాల్గొన్నారు.




## నవోదయ మోడల్ పరీక్షల్లో సత్తాచాటిన రవీంద్ర విద్యార్థులు

*అశ్వాపురం,ఫిబ్రవరి10,ప్రభాతవార్త.*



బూర్గంపాడు మండలం సారపాకలోని బ్రిలియంట్ నవోదయ కోచింగ్‌సెంటర్ ఆధ్వర్యంలో గతవారం 5వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన నవోదయ మోడల్ పరీక్షలో అశ్వాపురం రవీంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటి మొదటి ఐదు స్థానాలను స్వంతం చేసుకున్నారు.జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి 60మంది విద్యార్థులు పరీక్ష రాయగా రవీంద్ర పాఠశాలకుచెందిన బి చరిత 4వస్థానం,పి ప్రదర్శ్ 6వస్థానం, ఎస్‌కే అబ్రార్ 7వస్థానం,ఎ మహాలక్ష్మి 9వస్థానం,కె మురళి సాయి10వ స్థానంలో నిలిచారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ దొడ్డ రమేష్,సిబ్బంది అభినందించారు.

## సింగరేణి డైరెక్టర్లను కలిసిన టీబీజీకేఎస్ బ్రాంచి నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని కార్మికుల సమస్యలను, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ బొగ్గుగని కార్మికసంఘం(టీబీజీకేఎస్) బ్రాంచి నాయకులు మణుగూరు ఏరియాకుఉ విచ్చేసిన నూతన సింగరేణి సంస్థ డైరెక్టర్లను కలిసి వినతిపత్రం అందజేసినట్లు శుక్రవారం తెలిపారు. కేంద్ర డిప్యూటీజనరల్ సెక్రటరీ అబ్దుల్ రవూఫ్, బ్రాంచి నాయకులు వీరభద్రయ్య, కాపా శివాజీ, బానోత్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కేపీయూజీని ప్రమాదరహిత మైన్‌గా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10:*




నిరంతరం రక్షణచర్యలను పర్యవేక్షిస్తూ కొండాపురం భూగర్భగనిని ప్రమాదరహిత మైన్‌గా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని మైన్ మేనేజర్ బీరెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం రక్షణకమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిఉద్యోగి తప్పకుండా ఎస్‌ఓపీ పాటించాలన్నారు. గని అధికారులు మధుబాబు, భరత్, ఫిట్‌సెక్రటరీ నాగెల్లి వెంకటేశ్వర్లు, పాండురంగయ్య, సురేష్, ప్రసాద్, శ్రీనివాస్, శివప్రసాద్, జహీర్, వెంకటేశ్వర్లు, లవన్‌కుమార్, వినయ్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వయంభూ అభినవ శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణం

*అశ్వాపురం,ఫిబ్రవరి10,ప్రభాతవార్త.*

మండలపరిధిలోని నెల్లిపాకబంజరలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత స్వయంభూ అభినవ శ్రీ వెంకటేశ్వరస్వామి నవదశ కళ్యాణం శుక్రవారం ఉదయం 10.33గంటలకు అంగరంగ వైభవంగా జరిగింది.ఆలయ క్రిందిభాగంలోవున్న సువిశాల మైదానంలో వేసిన తాటాకు పందిళ్ళకింద 20జంటలచే పూజారులు శేషాచార్యులు, పరాంకుశం కృష్ణమాచార్యులు శాస్త్రోక్తంగా, వేదమంత్రాలతో కళ్యాణాన్ని జరిపించారు. శుక్రవారం ఉదయం 5గంటలకు సుప్రభాతసేవ, బాలబోగము,సర్వసుత్యర్థం పారమాత్మిక హోమం, పూర్ణాహుతి,తలంబ్రాలు కలుపుట, ఎదుర్కోలు అనంతరం 10.30గంటలకు అభినవ శ్రీ వెంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది.సాయంత్రం గరుడపూజ, ధ్వజారోహణం, గరుడముద్దలు (సంతానంలేని వారికి గరుడముద్దలు) శయనాదివాసం (పవళింపుసేవ,తీర్థప్రసాద గోష్టి



నిర్వహించారు. కళ్యాణానికి ప్రభుత్వవిప్ రేగా కాంతారావు సతీమణి సుధారాణి,పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య,భద్రాచలం పేపర్ బోర్డ్ మాజీ డీజీఎం నిరంజన్,వేములపల్లి రమేష్,స్థానిక ప్రజాప్రతినిధులు చుట్టుప్రక్కల గ్రామాలనుండి భక్తులు వేలాదిగా తరలివచ్చారు.

**1500మంది భక్తులకు అన్నదాన ం**

శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణానికి హాజరైన సుమారు 1500మంది భక్తులకు ఆలయ నిర్వహణ కమిటి సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయ నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు సమకూర్చడంతో



మొండికుంట,మల్లెలమడుగు,రామచంద్రాపురం, ఇరవెండి,ఆనందాపురం నుండి హాజరైన భక్తులు సంతోషం వ్యక్తంచేశారు.

# నిత్య జాతీయ గీతాలపన..అపూర్వ స్పందన

*మణుగూరు రూరల్,ఫిబ్రవరి,10 ప్రభాతవార్త:*

ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి,జాతీయ భావం పెంపొందించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండల కేంద్రం తెలంగాణ చౌరస్తాలో గత నాలుగు సంవత్సరాలుగా మణుగూరు వ్యాపారస్తులు,పోలీసు వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్య జనగణమన కార్యక్రమం డీఎస్పీ, రాఘవేంద్రరావు, సిఐ.ముత్యం రమేష్ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతోంది. ప్రతి రోజు పట్టణ ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు, వ్యాపారస్తులు, యువత, ఆటోవాలాలు కార్యక్రమంలో భాగంగా ఉదయం 8-30గం లకు ఎక్కడివారు అక్కడే నిలబడి జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తూ జాతీయ గీతాన్ని ఆలపిస్తున్నారు. నిత్యం అంబేడ్కర్






సెంటర్ చౌరస్తా, సినిమాహాల్ సెంటర్, సురక్షా బస్టాండ్ కూడలి, తెలంగాణ చౌరస్తాలలో జాతీయ గీతాలపన సమయంలో ప్రజల నుంచి అపూర్వ స్పందన దక్కించుకున్నది. ఈ సందర్భంగా సిఐ.ముత్యం రమేష్ మాట్లాడుతూ..నేటి తరంలో జాతీయత పెంచేలా జనగణమన, నిత్య జాతీయ గీతాలపన చేయడం అభినందనీయమన్నారు. ప్రతి వ్యక్తి ఆలోచన సమాజశ్రేయస్సు కోసం మార్పు రావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు,యువత దేశభక్తిని కలిగి ఉత్తమ ప్రవర్తనతో ఉండాల న్నారు. యువత గంజాయి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు.

# ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వాలీబాల్‌కిట్స్ పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10:*

ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలమేరకు రేగావిష్ణు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పినపాక నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు ఎమ్మెల్యే రేగా సతీమణి సుధారాణి చేతులమీదుగా వాలీబాల్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, రామిడి రామిరెడ్డి, వట్టం రాంబాబు, యూసఫ్‌షరీఫ్, పోలెబోయిన అనిల్, లక్ష్మణ్, విక్రమ్, రవిప్రసాద్, రమేష్, సృజన్, శివశంకర్, నాగరాజు, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎమ్మార్పీఎస్ కార్యాలయం ప్రారంభం

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10:*

మణుగూరు మండల కేంద్రంలో పినపాక నియోజకవర్గ మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి(ఎమ్మార్పీఎస్), ఎంఎస్‌పీ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. తొలుత జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి ఎమ్మార్పీఎస్ పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ బోయిళ్ల వెంకటేశ్వర్లు, అర్ర కనకయ్యలు రిబ్బన్ కట్‌చేసి కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం సుదీర్ఘపోరాటం చేస్తూ వర్గీకరణ ఫలాలు సాధించి, అనుభవించి కొట్టివేయబడి, తిరిగి మలిఉద్యమం చేస్తూ అనేక ఫలితాలు పొందిన చరిత్ర మహాజన నేత మందకృష్ణ మాదిగకు దక్కిందన్నారు. ఈ నెల 13న బీజేపీ ప్రభుత్వంపై మరోపోరాటానికి సిద్ధమై




జాతీయరహదారుల దిగ్బంధానికి పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ జాతీయ నిర్బంధనం కార్యక్రమంలో మాదిగ, మాదిగ ఉపకులాలు పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొంకటి రాయలింగం, మందా కోటేశ్వరరావు, కొమ్ము హుస్సేన్, కనుకు రమేష్, దంసలపురి కిరణ్, రేపాక సైదులు, ఉసికెల కొండయ్య, చెక్కా రమేష్, రజిత, బాబూరావు, కుమారస్వామి, రాజు, కృష్ణ, రవికుమార్, రాము, సునీల్, నర్సింహారావు, నాగరాజు, నానాజీ, సీపీఐ నాయకులు లక్ష్మీనారాయణ, సర్వర్, బీసీ నాయకులు జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# భాస్వరం ఎరువును (పీఎస్‌బి) కరిగించే జీవన ఎరువులు పంపిణీ

**బోనకల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో భాస్వరం ఎరువును (పీఎస్‌బి) కరిగించే జీవన ఎరువులు పంపిణీ, వాడకం, పొందే ప్రయోజనాలను గూర్చి వ్యవసాయ విస్తరణాధికారి నాగినేని నాగసాయి రైతులకు క్షేత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూసార పరీక్షల ఫలితాల ప్రకారం భాస్వరం నిల్వలు ఎక్కువగా ఉన్నా అవి భూమికి అందుబాటులో లేకపోవడం వలన భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులు వాడటం ద్వారా మంచి ఫలితాలు రాబట్టవచ్చునని వివరించారు. పంట ఎదుగుదలలో భాస్వరం వంటి స్థూల పోషకం కీలకమైనది. భాస్వర పోషకం వేర అభివృద్ధికి, వివిధ జీవ క్రియలలో క్రీయాశీలకంగా వ్యవహరిస్తుంది. అదే విధంగా ఎంజైమ్‌లను, సేంద్రియామ్లాలను ఉత్పత్తి చేసి పంట ఎదుగుదలకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఎకరాకు 2కేజీల పిఎస్‌బి ఎరువును 200ల కేజీల పశువుల ఎరువుతో కానీ లేక వానపాముల ఎరువుతో కలిపి ఆఖరి దుక్కిలో లేదా ఆఖరి దమ్ములో సమానంగా వెదజల్లవలెను. అంతే కాకుండా 100మిల్లి



లీటర్ నీటిలో, 10గ్రాములు బెల్లం కలిపి 200గ్రాములు పీఎస్‌బి జీవన ఎరువు ఎకరాకు సరిపడా విత్తనంకు విత్తనశుద్ధి చేయడం ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చునని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు చిట్టిమోదు నాగేశ్వరరావు, ఉమ్మినేని భాస్కర్‌రావు, వంగల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గత 3రోజులుగా మిషన్ భగీరథ నీళ్ళు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు

**బోనకల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**
గోవిందాపురం ఏ లో గత 3రోజులుగా మిషన్ భగీరథ నీళ్ళు రాక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా గోవిందాపురం ఏ సర్పంచ్ భాగం శ్రీనువాసరావు మాట్లాడుతూ.... నెలలో 10 నుండి 15రోజులు ఇదే సమస్య అని శుక్రవారం ఆయన తెలిపారు. మా గ్రామంలో అంతా ఫ్లోరిడ్ వాటర్ కావడం వల్ల బోర్డు ఉన్న మంచినీరు త్రాగలేని పరిస్థితి. గ్రామంలో ఇటువంటి ఇబ్బందికర పరిస్థితుల్లో శుక్రవారం ఉదయం గ్రామ పంచాయితీ ఆఫీసు



దగ్గరకి వచ్చి మహిళలు, గ్రామ ప్రజలు నిరసన వ్యక్తం చేశరాఉ. గ్రామంలో నెలలో 10 నుండి 15రోజులు వరకు పైపులు పగలటం వలన నీళ్ళు రాని పరిస్థితి రాయన్నపేట నుంచి గోవిందపురం వరకు పాత పైపు కావడం వలన ఇటువంటి సమస్య వస్తుందని సర్పంచ్ భాగం శ్రీనివాసరావు తెలిపారు. అధికారులు స్పందించి గ్రామానికి మంచినీరు అదే విధంగా చూడాలని అదికారులు కోరారు. గ్రామంలో మహిళలు మాట్లాడుతూ... గ్రామంలో బోర్డు ఉన్నా... కానీ అవి ఉప్పునారు కావడంతో ఫ్లోరైడ్ సమస్య కూడా ఉండటం వలన అవి త్రాగడానికి కూడా పనిచేయని పరిస్థితి వెంటనే అధికారులు స్పందించి మంచినీటి సమస్యను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# మీడియాతో టీపీసీసీ అద్యక్షుడు రేవంత్‌రెడ్డి చిట్ చాట్ పాయింట్స్





**కామేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**
అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ నేత భట్టి యాత్రలో పాల్గొనలేక పోతున్నారు. రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆయన సోదరుడు ఇల్లందులో కాంగ్రెస్‌ను గెలిపించారు. ప్రజలు కేసీఆర్ ఇచ్చిన అవకాశం ముగిసింది. 10 బడ్జెట్‌లలో రూ. 23లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. ఒక్కో నియోజకవర్గానికి రూ. 20కోట్లు ఖర్చు చేయాలని, మరి ఇల్లందు నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎందుకు ఇవ్వలేకపోయరని, రూ. 5వేల కోట్లు ఫీజు రీయబర్స్ మెంట్ బకాయిలు ఇన్నాయని, ఆరోగ్యశ్రీలో రూ. 800కోట్లు బకాయిలు ఉన్నాయని, 2003కు ముందు విద్యుత్ కోతలు ఉన్నట్లే... ఇవాళ రాష్ట్రంలో పరిస్థితులున్నాయని, ఆనా3డు ఎదుర్కొన్నట్లుగానే ఈనాడు రాష్ట్రంలో విద్యుత్ సంక్షేమం ఎదుర్కొంటున్నామని, ఆనాడు బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమంతో ప్రభుత్వం కుప్పకూలిందని, సాధ్యం కాదన్న ఉచిత విద్యుత్‌ను కాంగ్రెస్ అమలు చచేసి చూపిందన్నారు. రైతులకు అనుకూలమైన విధానాన్ని కాంగ్రెస్ తీసుకొచ్చిందని, రైతులకు 24గంటల విద్యుత్‌పై కేసీఆర్ ఆడంబరపు ప్రకటనలు ఇచ్చారని, ప్రైవేట్ విద్యుత్ సంస్థల్లో 50శాతం కమీషన్లు దండుకున్నారని, రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు రూ. 20కోట్లు బకాయి పండిందని, ట్రాన్స్‌కో, జెన్‌కో కలిపి రూ. 60వేల కోట్ల అప్పులో మునిగిపోయాయని, కేసీఆర్ ధన దాహంతోనే ఈ పరిస్థితి విద్యుత్ కొనుగోళ్ళల్లో రూ. వేల కోట్లు కుంభకోణం జరిగిందని, ఏపీలో మిగులు విద్యుత్ తక్కువ ధరకే సరఫరా చేస్తామన్న కేసీఆర్ సుముఖత చూపలేదు. కమీషన్లు, కాసులకు కక్కుర్తి కోసమయే తను నమ్మిన బంట్ల వద్ద కొనుగోలు చేశారని, ఛత్తీస్‌ఘడ్ విద్యుత్ ఒప్పందంలో లోపభూయిష్టం ఉందని గతంలో ఉద్యోగి రఘు ఫిర్యాదు చేశారని, దీన్ని ఒప్పుకొని అధికారిని కేసీఆఆర్ బదిలీ చేశారని, గుజరాత్ కంపెనీతో రూ. వెయ్యి కోట్లు లంచం తీసుకుని కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీని కొన్నారని, దాదాపు రూ. 10వేల కోట్లు అప్పుభరం జెన్‌కో, ట్రాన్స్‌కో మీద పెట్టారని, యాదాద్రి పవర్ ప్లాంట్ టెండర్ లేకుండా బీహెచఈఎల్‌కు అప్పగించారన్నారు. తొమ్మిదేళ్ళయినా యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తి చేయలేదని రూ. 10వేల కోట్లు భద్రాద్రి కోసం రూ. 35వేల యాదాద్రి కోసం అప్పు ఇచ్చారు. స్థాయి, అనుభవం లేని అధికారులకు బాధ్యతలు అప్పగించారు. చిన్న ఉగ్యోగాలు చేసి, రిటైర్డ్ అయిన ప్రభాకర్‌రావును జెన్‌కోకు సీఎండీగా నియమించారు. దోపీడీకి సహకరించిన ప్రభాకర్‌రావుకు, రఘుమారెడ్డికి ఉన్నతమైన బాధ్యతలు అప్పగించారు. కేసీఆర్ దోపిడీ వల్లే విద్యుత్ సంస్థలు కుప్పకూలిపోయాయి. రైతులు తీవ్ర విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటున్నారు. 2014 నుంచి జరిగిన విద్యుత్ కొనుగోలపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తొంది. యాదాద్రి పవర్ ప్లాంట్ విషయంలో జరిగిన అవకతవకలపై విచారణ చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రూ. 20వేల కోట్లు బకాయిలను వెంటనే చెల్లించాలని, ఎవ్వరూ ఏసీడీ చార్జీలు కట్టవద్దని విజ్ఞప్తి చేస్తున్నామని, ప్రభుత్వ వైఖరిపై నిరసనలు తెలపాలని, కాంగ్రెష్ ప్రభుత్వం వచ్చాక ఏసీడీ చార్జీలు రద్దు చేస్తుందని, రైతు సంగాలు, రైతులు అందరం రోడ్డెక్కుదామని, బషీర్‌బాగ్ ఉద్యమం లాంటి మరో ఉద్యమం చేపట్టాల్సి న అవసరం ఉందని, మొదటి దశలో రోడ్డెక్కి నిరసన, ఆ తర్వాత సబ్ స్టేషన్‌లో ముట్టడి ఈఆర్సీ సరైన నిర్ణయం తీసుకోకపోతే విద్యుత్ సాధను ముట్టడిస్తామని, ఈ బోపిడీ లబ్దిదారులు కేసీఆర్, కేటీఆర్, హారీస్‌రావు, కమ్యూనిస్టులు దోపిడీదారుల పక్షాన ఉంటారో... ప్రజల పక్షాన కొట్లాడుతారో నిర్ణయించుకోవాలన్నారు. జాతీయ స్థాయిలో కమ్యూనిస్టులు కాంగ్రెష్‌తో కలిసి పనిచేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై పోరాడుదామన్నారు.




## గ్రామ దేవతలకు బోనమెత్తిన మహిళలు



**బోనకల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**
బోనకల్ మండల పరిధిలో లక్ష్మీపురం గ్రామంలోని 2017లో కొలువైన సీత సమేత రామచంద్ర గుడి ప్రతిష్ట జరిగింది. అదే రోజు గ్రామ దేవతలు, ముత్యాలమ్మ, సత్యమ్మను ప్రతిష్టించారు. ఫిబ్రవరి 10వ వార్షికోత్సవ సందర్భంగా గ్రామ దేవతలకు బోనమెత్తి మొక్కులు చెల్లంచడం జరిగింది. తీర్ద ప్రసాదాలు అమ్మవార్లకు సమర్పించి, తమ వేడుకలను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి, మేడేపల్లి రామకోటయ్య, ఆలయ ధర్మకర్త చైర్మన్ కిలారు రామకోటేశ్వరరావు, కిలారు చిన్న వెంకటేశ్వరరావు, బెజవాడ మల్లికార్జునరావు, మహిళా భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మా నియోజకవర్గాలు తెలంగాణలో లేవా...?

### అభివృద్ధి కోసం నిధులు ఎందుకు ఇవ్వరు...?

### అసెంబ్లీలో సర్కార్‌ను నిలదీసిన సీఎల్పీ నేత భట్టి

**మధిర, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**



కాంగ్రెష్ పార్టీ శాసన సభ్యులను ప్రజలు ఎన్నుకోలేదా...? ఎందుకు ప్రభుత్వం నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని సీఎల్పీ నేత మధిర శాసనసభలో జరిగిన బడ్జెట్ పద్దుల డిమాండ్లపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.... ప్రజాస్వామ్య పద్దతిలోనే కాంగ్రెస్ ఎమ్మెల్యే తమను ప్రజలు ఎన్నుకున్నారని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికైన శాసన సభ్యులు అందరినీ సమానంగా చూస్తున్నామని, మంత్రి కేటీఆర్ గొప్పగా చెప్పడంను తప్పు పట్టిన ఆయన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలకు నిధ/లు ఇవ్వకపోవడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మధిర మున్సిపాలిటీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు అడిగి 2ఏండ్లు అవుతున్నదని, ఇప్పటి వరకు ఒక్క పైస ఇవ్వలేదని, కేంద్రం నిధులు ఇవ్వడంలేదని విమర్శలు చేసే మీరు మాకు ఎందుకు నిధులు ఇవ్వడం లేదని అసెంబ్లీ వేదికగా మంత్రిని నిలదీసారు. మధిరలో కోర్టు భవనం లేక పశువుల ఆస్పత్రిలు నడుపుతున్నారని, ఫోటోలు తీసుకొచ్చి న్యాయ శాఖ మంత్రికి చూపించాననీ, భవన నిర్మాణానికి నిధులు ఇవ్వమని విన్నవించుకొని సంవత్సరాలు దాటుతున్న పట్టించుకోవడం లేదన్నారు. మధిర నియోజకర్గ కేంద్రంలో ఎన్‌జెఎన్‌టీయు కళాశాలను మంజూరు చేయాలన్న మా నియోజకవర్గ ప్రజల వినతిని పేడచెవినపెడుతున్న మాట వాస్తవం కాదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఐటీని గొప్పగా అభివృద్ధి చేస్తున్నామని, గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం తెలంగాన రాష్ట్రం ఏర్పడి 8సంవత్సరాలు దాటుతున్న ఒక్క త్రిపుల్ ఐటీ కళాశాలను ఏర్పాటు చేశారా.... ఎందుకు ఏర్పాటు చేయలేదన్నారు...? ఖమ్మం, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలో త్రిపుల్ ఐటీ కాలేజీలను ఏర్పాటు చేయాలని, ఇంర్డస్టియల్ పార్కు ఆలాట్‌మెంట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50శాతం తగ్గకుండా పరిశ్రమలు పెట్టుకోవడానికి రిజర్వేషన్లు కల్పించాలనీ డిమాండ్ చేశారు. 80శాతానికి పైగా ఉన్న ఈ ప్రజానినకానీకి పరిశ్రమల ఏర్పాటులో వాటా లేకపోవడం చాలా బాధకరమన్నారు. మెప్మా పరిధిలో ఉన్న స్వయం సహాయక పొదుపు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతునామన్నారు. ఔటర్‌రింగ్ రోడ్డు చుట్టూ శాట్‌లైట్ టౌన్‌షిఫ్ పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అందవంపై ప్రస్తావించిన ఆయన సుప్రీంకోర్టుగలో పెండింగ్‌లో ఉన్న వివాదం పరిష్కారమైన క్రమంలో రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వానికి భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.




## 25న ఏఐకేఎంఎస్ జిల్లా కౌన్సిల్‌ను జయప్రదం చేయండి

*ములకలపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండలం మోరంపల్లిబంజర్‌లో ఈనెల 25న అఖిలభారత రైతుకూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా జనరల్ కౌన్సిల్ సభను నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.ఉమర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా చేపట్టే ఈ జనరల్ కౌన్సిల్‌కు వేలాదిగా రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, కేంద్రం తెచ్చిన నల్లచట్టాలు, లేబర్‌కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతు వెన్నెముకను విరిచేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధానాలు అనుసరిస్తున్నాయని మండిపడ్డారు. మోరంపల్లిబంజర్‌లో 25న జరిగే కౌన్సిల్ సమావేశానికి రైతులు, రైతుసంఘం నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ నాయకులు ముదిగొండ మల్లయ్య, ఆదినారాయణ, చావళ్ల సీతారాములు, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## వివాహా వేడుకలో పాల్గొన్న తాటి

*ములకలపల్లి,ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :*



మండల పరిధిలోగల మొగరాలగుప్ప గ్రామంలో కోర్స రామకృష్ణ మా భూమి విలేకరి సోదరుడు బాబు-సరస్వతి వివాహ వేడుకలో పాల్గొన్న అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే,టీపీసీసీ ప్రదాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు నూతన వధువరులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు పోతుగంటి క్రాంతి, ముదిగొండ శ్రీనివాస్, కీసరి వెంకటేశ్వర్లు, గాదెగోని వెంకటేష్ గౌడ్, ఈర్ల రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సదరం సర్టిఫికెట్ల కోసం స్లాట్ బుక్ చేసుకోండి: ఎంపీడీవో

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:*

మండలంలో ఉన్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ల కోసం ప్రత్యేకంగా స్లాట్ బుకింగ్ కోసం షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు ఎంపీడీవో రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో రెండు నెలల పాటు సంబంధిత తేదీల్లో ప్రత్యేకంగా పరీక్షలు చేసి వైకల్యం ఉన్న వారికి సర్టిఫికెట్లు అందజేస్తారని చెప్పారు. శారీరక లోపం ఉన్న వారు ఈ నెల 3, 14, 27, 28 తేదీల్లో, వచ్చేనెల 3, 14, 24, 28 తేదీల్లో, మానసిక వైకల్యం ఉన్న వారికి ఈ నెల 7వ తేదీన, వచ్చేనెల 9వ తేదీన, దృష్టిలోపం ఉన్న వారికి ఈ నెల 21, వచ్చేనెల 17న, వినికిడి లోపం ఉన్న వారికి ఈ నెల 21న, వచ్చేనెల 24 తేదీల్లో స్లాట్ బుక్ చేసుకునే అవకాశం కల్పించారని అన్నారు.

## నిరుపేద మహిళకు ఆర్థిక సాయం

*పాల్వంచ, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:*



ఇల్లెందుకు చెందిన నిరుపేద మహిళ కుంచపర్తి పుష్పకు ఆర్యవైశ్య, వర్తక సంఘం నాయకులు ఆర్థిక సాయం చేశారు. తన భర్త చనిపోవడంతో తన ఇద్దరు కుమార్తెల పోషణలో, వారిలో ఒక అమ్మాయి పూర్తిగా దివ్యాంగురాలు. ఇంకొక అమ్మాయి వనజ డిగ్రీ చేస్తూ గ్రూప్‌వన్ పరీక్షకు కోచింగ్ తీసుకుంటుంది. ఆ కోచింగ్‌కు రూ.44 వేలు ఫీజు కట్టాలి. అతి కష్టంపై రూ.10 వేలు కట్టారు. మిగిలిన 34 వేలు కట్టాల్సి ఉంది. అయితే యాజమాననయం ముందు ఒక రూ.10 వేలు కట్టండి మిగతా డబ్బులు ఆరు నెలల్లో ఇవ్వండి అని చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న చలువాది ప్రకాష్, వసుందర జ్యూవెలరీ రామారావులు కలిసి రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో చలువాది రాజ్యలక్ష్మీ, మానస, వనజ తదితరులు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ గోల్డ్ మెడల్ మాస్టర్ సమీుద్దీన్‌ను అభినందించిన డీఎస్పీ

*కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:*

హైదరాబాద్ లాల్‌బహదూర్ ఇండోర్ స్టేడియంలో ఐదవ ఆలిండియా మాస్టర్ పవర్ లిఫ్టింగ్ గేమ్స్ జరిగాయి. కొత్తగూడానికి చెందిన పవర్ హౌస్ జిమ్ కోచ్ ఎండీ సమీయుద్దీన్ ఈవెంట్స్‌లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ ప్రత్యేకంగా అభినందించారు. శుక్రవారం తన కార్యాలయంలో సమీయుద్దీన్‌ను శాలువతో సత్కరించారు. భవిష్యత్తులో ఒలంపిక్స్‌లో పాల్గొనేలా మరింత సాధన చేయాలని ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ కీర్తిని చాటిచెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ట్రైనర్ కృష్ణారావు, దస్తగిరి, సుబ్రహ్మణ్యం, రాజా, పాషా, లారెన్, రాజేష్, రమేష్‌లు అభినందనలు తెలిపారు.



## శ్రీధర్‌బాబుకు మున్నూరు కాపు సంఘ కులస్థుల కృతజ్ఞతలు

*కాటారం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

ఏఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మున్నూరు కాపు సంఘం జయశంకర్ భూపాలపల్లి ఉపాధ్యక్షుడు కవ్వాల చంద్రశేఖర్, మున్నూరు కాపు సంఘం కాటారం మండల అధ్యక్షులు తోట కోటేశ్వర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు శుక్రవారం వేర్వేరుగా ప్రకటించారు. మున్నూరు కాపుల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించాలని అసెంబ్లీలో మున్నూరు కాపు కులస్థుల కోసం గళం వినిపించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరు కాపులకు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని అన్నారు. మున్నూరు కాపు భవన నిర్మాణానికి స్తలం కేటాయించడంతో పాటు ప్రతి మున్నూరు కాపు విద్యార్థులకు, విద్యార్థినీలకు సరైన వసతులు కల్పించాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు కోరినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారికి మున్నూరుకాపు కులస్తులందరి తరపసున వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

*మల్హార్‌రావు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

జీవితంపై విరక్తి చెంది ఒకిరాణ వ్యాపారి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషాధకరమైన సంఘటన మండలకేంద్రమైన తాడిచర్లలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. కుఉటుంబ సభ్యులు, కొయ్యూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రామని రమేష్(38)అనే కిరాణ వ్యాపారి ఇటీవల వ్యాపారం పడిపోవడంతో కుటుంబ పోషణ బారమైంది. ఈక్రమంలో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో శుక్రవారం తెల్లవారు జామున పురుగుల మందు సేవించడంతో గమనించిన చుట్టు పక్కల ఉన్న వారు గమనించి చికిత్స కోసం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతునికి బార్యతో పాటు నాలుగు సంవత్సరాల కూతురు ఉన్నట్లు తెలిపారు. మృతుని తండ్రి రామిని రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ కుమరస్వామి తెలిపారు.

## తాడిచర్ల జిపి నూతన భవనానికి శంకుస్థాపన

*మల్హార్‌రావు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించినట్లుగా సర్పంచ్ సుంకరి సత్యనారాయణ తెలిపారు. నూతన భవన నిర్మాణం కోసం మండల పరిషత్ కార్యాలయం పక్కన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ.20లక్షలతో భవన నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వేద పండితులు కృష్ణమాచార్యలు, పిఏసిఎస్ ఛైర్మన్ మల్కా ప్రకాష్ రావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు గోనె శ్రీనివాస రావు, వార్డు సభ్యులు బండి స్వామి, ఆకుల సది, ఇందారపు సది, నాయకులు అక్కపాక సమ్మయ్య, గుమ్మడి రవి, కామ బాపు, పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కుటుంబ పాలనకు చరమగీతం పాడాలి : జిఎస్ఆర్

**-మండలానికి చేరిన జోడోయాత్ర**

**-కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం**

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేక విధానాలపై మండిపాటు**

*చిట్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*



ఆత్మబలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ కుటుంబ పాలనలో చిక్కుకుందని ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని టిపిసిసి కార్యవర్గ సభ్యుడు, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. జిఎస్ఆర్ హాథ్ సే హాథ్ జూడో పాదయాత్ర శుక్రవారం మండలంలోని దూతపల్లికి చేరింది. అక్కడినుండి పాసిగడ్డ తండా, ఒడితల కొత్తపేట మీదుగా సాగింది. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలతో గ్రామాల్లో సాగిన పాదయాత్రను ఉద్దేశించి గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించాయని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు నిత్యవసర వస్తువుల ధరలను పెంచి సామాన్యుడి పై పెనబారం మోపాయని ఆవేదన వ్యక్తం దేశ సంపదలను కార్పోరేట్ వారికి అప్పగించి దుర్భర పాలనను కేంద్ర కొనసాగిస్తుందని ఆరోపించారు. ఆదాని, అంబానీలకు కొమ్ముకాస్తున్న కేంద్రానికి వచ్చే ఎన్నికల్లో బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. సీఎం కేసిఆర్ అనాలోచిత చర్యల వల్ల రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని నెలసరి వేతనాల ఇవ్వలేని దుస్థితికి రాష్ట్రం చేరుతుందని అనా న్నరు. రాచరిక పాలన కోనసాగిస్తున్న సీఎం కెసిఆర్‌కు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి పార్టీ అభివృద్ధి కోసం విజ్ఞప్తి చేశారు. అయన వెంట జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి, మహిళ జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి మండల అధ్యక్షుడు తిరుపతి సీనియర్ నాయకులు చిలుకల రాజ కొమురయ్య, ముకిరాల మధు వంశీకృష్ణ ప్రధాన కార్యదర్శి కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, శ్రీనివాస్ నాయక్, మూల శంకర్ గౌడ్, ఎంపిటిసి డబ్బేట అనిల్, సర్పంచ్ సాంబలక్ష్మి జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ చూపాలి

**- కమిషనర్ లావడ్యూ జీవన్‌లాల్**

జూలూరుపాడు, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:




విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ చూపాలని తద్వారా దేశానికి సేవ చేసేందుకు దోహదపడుతుందని ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ కమిషనర్ లావుడ్యా జీవన్‌లాల్ అన్నారు. మండల పరిధిలోని పడమటి నర్సాపురం గ్రామంలో ఉన్న గిరిజన బాలికల ఆశ్రమ ఉననత పాఠశాలల్లో హైదరాబాద్ గీతం యూనివర్సిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థి దశ నుంచే సైన్స్ పట్ల ఉతానసహం చూపడం వల్ల భవిష్యత్తులో సైంటిస్టులుగా మారి దేశ రక్షణలో ప్రధాన పాత్ర వహించే మహత్తర అవకాశం లభిస్తుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతీ ఒక్కరూ సైన్స్ పట్ల అవగాహన పెంచుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు. విద్యార్థుల్లో సైన్స్ పట్ల దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు తమవంతు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలో ఉంచిన భౌతిక, రసాయన శాస్త్రాలకు సంబంధించిన వివిధ ప్రయోగాలను ఆయన పరిశీలించారు. అనంతరం పడమటినర్సాపురంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గీతం యూనివర్సిటీ ప్రతినిధులు, ఎంఈవో వెంకటేట్, సీఐ వసంత్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, ఎంపీపీ లావుడ్యా సోనీ, జెడ్పీటీసీ కళావతి, సర్పంచ్‌లు కిషన్‌లాల్, నరసింహారావు, శాంతిలాల్, రాములు, శాంతిరాం, నాయకులు ఎలనంకి సత్యనారాయణ, కొమ్మినేని పాండురంగారావు, యదళ్లపల్లి వీరభద్రం, లకావత్ గిరిబాబు, రోకటి సురేష్, ఖాజా రమేష్, వేల్పుల నరసింహారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెకంటి సతీష్, నున్నా రంగారావు, మాజీ అధ్యక్షుడు చౌడం నరసింహారావు, దుద్దుకూరు కృష్ణప్రసాద్, రామిశెట్టి రాంబాబు, మోదుగు రామకృష్ణ, బానోత్ ధర్మ, పణితి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులు

**- మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు**

కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:

తెలంగాణ మీడియా ద్వారా రెండు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని మీడియా అకాడమీ సెక్రటరీ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహణపై పట్టణంలోని పీఆర్ ఫంక్షన్ హాల్‌లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో కొత్తగూడెం స్థానిక సింగరేణి మహిళా కళాశాలలో ఈ నెల 11, 12 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జర్నలిస్టుల శిక్షణా తరగతుల గురించి వివరించారు. జర్నలిస్టుల శిక్షణ, సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ మీడియా అకాడమీ పనిచేస్తుందని, చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం, పెన్షన్లు, చదువుకుంటున్న పిల్లలకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమాలను చేపడుతూ అన్ని రకాలుగా మీడియా అకాడమీ ఆదుకుంటుందని వివరించారు. ఇపనపటి వరకు పాత 10 జిల్లాల్లో శిక్షణ తరగతులు నిర్వహించడమే కాకుండా హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయిలో మహిళా జర్నలిస్టులకు, ఉర్దూ జర్నలిస్టులకు, దళిత జర్నలిస్టులకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులను నిర్వహించామని వివరించారు. జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, జెడ్పీ చైర్మన్, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు విశిష్ట అతిథులుగా పాల్గొని ప్రారంభిస్తారని, విలేఖరులు సకాలంలో హాజరుకావాలని కోరారు. ఈసమావేశంలో ఓఎస్డీ రెహమాన్, డీపీఆర్‌వో శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



# పేకాటస్థావరాలపై ఎస్సై దాడి

**- ఐదుగురిపై కేసు నమోదు రూ.3 వేలు స్వాధీనం**

చంద్రుగొండ, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:



చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు స్థానిక ఎస్సై విజయలక్ష్మి తమ సిబ్బందితో మెరుపు దాడి చేసి ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని అలానే రూ.3 వేలు నగదును స్వాధీనం పర్చుకొని ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విజయలక్ష్మి తెలిపారు. గత రెండు నెలల వ్యవధిలోని పలుమార్లు పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి పలువురిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఒక పక్క లాండర్ మరో పక్క మండలంలో పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకుంటున్న ఎస్సై విజయలక్ష్మిని మండల ప్రజలు పలువురు అభినందిస్తున్నారు. ఓ మహిళ ఎస్సై కాబట్టి మహిళల బాదసాదకాలు తెలుసుకొని చెడు వ్యవసాల బారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నారని గ్రామాల్లోని మహిళలు ప్రత్యేకంగా ఎస్సైని అభినందిస్తున్నారు.

# వెంకటేశ్వరస్వామి కల్యాణ వాల్‌పోస్టర్లు విడుదల

కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:

సింగరేని కొత్తగూడెం ఏరియాలోని వీకే 7మైన్ గుట్టపై కొలువై ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం మార్చి 3వ తేదీన జరగనున్న సందర్భంగా స్వామివారి కల్యాణ క్రతువు వాల్ పోస్టర్లను గని మేనేజర్ శంకర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ శనిగరపు శంకర్, పిట్ ఇంజనర్ గోదావరి శ్రీనివాస్, ఎస్‌వో అభిలాష్, బాలేరు, కుమార్‌రావు, సురేష్, అర్చకులు శశి, శేఖర్, పరశురాం, శంకర్, చిన్ని, బాలప్రసాద్, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ పాల్గొన్నారు.

# పాల్వంచలో హాత్‌సే హాత్‌జోడో యాత్ర

పాల్వంచ, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:

చారిత్రాత్మకమైన 3500 కిలోమీటర్ల భారత్ జోడో యాత్రకు సంఘీభావంగా టీపీసీసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ నాయకత్వంలో స్థానిక పాల్వంచ బొల్లోరుగూడెం ప్రాంతంలో ప్రచార యాత్ర జరిగింది. కార్యక్రమం ప్రారంబంలో ఎడవల్లి కృష్ణ బొల్లోరుగూడెం రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. యాత్రలో భాగంగా ఎడవల్లి ఇంటింటికీ తిరిగి ఇటు రాష్ట్ర, అటు కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు



స్థానిక ప్రజలకు వివరించారు. మతాన్ని అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం అదే విధంగా ప్రాంతాన్ని అడ్డుపెట్టుకొని అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం చరమగీతం పాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల నరసింహాచారీ, కొండం వెంకన్నగౌడ్, పైడిపల్లి మనోహర్, బద్ది కిషోర్, జలీల్, వానపాకుల రాంబాబు, చాంద్‌పాషా, చంద్రగిరి సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వర్లు, నరేష్, రాము నాయక్, బాలు నాయక్, అజ్మీరా గోపి, కాశీ, గాంధీ, బాలాజీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ఈ నెల 15 నుంచి 'పది' విద్యార్థులకు ప్రత్యేక అల్పాహారం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:



పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ నెల 15వ తేదీనుంచి ప్రత్యేక అల్పాహారం అందించనున్నట్లు డీఈవో ఎన్ఎస్ఎస్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ఈ నెల 15వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు అల్పాహారం ఇవ్వనున్నామని చెప్పారు. జిల్లాలో మొత్తం 110 పాఠశాలలో చదువుతున్న 4058 మంది విద్యార్థులకు గాను ప్రతీ విద్యార్థికి రూ.15 చొప్పున అల్పాహారం కోసం సమగ్ర శిక్ష ఎస్‌పీడీ బడ్జెట్ విడుదల చేసినట్లు చెప్పారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి కార్యక్రమం అమలయ్యే విధంగా మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెచ్ఎంలు, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సేవలందించిన వారిని నిర్వాసితులను చేస్తారా

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

కొత్తగూడెం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:



సుధీర్ఘకాలం పాటు సింగరేణి సంస్థకు సేవలు అందించి పదవీ విరమణ పొందిన మాజీ కార్మికులను, సంస్థపై పరోక్షంగా ఆధారపడిన పేదలను నిర్వాసితులను చేయడం సింగరేణి యాజమాన్యానికి తగదని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని బర్మాక్యాంప్ ఏరియాలో మాజీ కార్మికులు, ఇతర నిరుపేదను నివాసముంటున్న క్వార్టర్లను, ఇదే ఏరియాలో సొంతంగా నిర్మించుకున్న ఇండ్లను సింగరేణి యాజమాన్యం కూల్చివేతకు పూనుకోవడంపై ఆయన స్పందిస్తూ శుక్రవారం శేషగిరి భవన్‌లో ఆయన మాట్లాడుతూ... సింగరేణి పుట్టుక నాటి నుంచి సంస్థలో పనిచేసిన వందలాది మంది మాజీ కార్మికులు, సంస్థపై పరోక్షంగా ఆధారపడిన కుటుంబాలు, మాజీ కార్మికుల వారసులు బర్మాక్యాంప్ ప్రాంతంలో నివసిస్తున్నారని, ఈ ప్రాంతంపై మక్కువ పెంచుకొని వేరే ప్రాంతాలకు వలస వెళ్లలేక సంస్థ నిర్మించిన క్వార్టర్లలో నివసిస్తున్నారని, ఇదే ప్రాంతంలో కొందరు ఇండ్లు నిర్మించుకోని నివసిస్తున్నారని, వీరిని ఖాళీ చేయించే చరనయలకు యాజమాన్యం పూనుకుందన్నారు.

# మట్టిలారీ సీజ్


పాల్వంచ క్రైం, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:




మండలంలోని రాజాపురం గ్రామ శివారు నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న లారీని పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీనివాస్ శుక్రవారం తెల్లవారు జామున కిన్నెరసాని ప్రాంతంలో సీజ్ చేశారు. లారీని స్టేషన్‌కు తరలించారు. చర్యల నిమిత్తం తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

# మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన సీపీఐ నాయకులు

చుంచుపల్లి, ఫిబ్రవరి 10 - ప్రభాతవార్త:



మండలంలోని చుంచుపల్లికి చెందిన బాదావత్ ఉమ పెద్దకర్మలకు సీపీఐ నాయకులు పాల్గొని సంతాపం తెలిపారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండల సీపీఐ కార్యదర్శి వాసిరెడ్డి మురళి, జగన్, కిట్టు, అమ్ములు, భాగం మాధవరావులు ఉన్నారు.




# ఏజెన్సీలో 3 రోజులు విధులు నిర్వహించాలని కోరడం హాస్యాస్పదం

చర్ల ప్రభాతవార్త:

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం డివిజన్ పరిధిలో గల చర్ల మండలంలో గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ.. మారుమూల గ్రామాల్లో ఐటిడిఏ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు రహదారులు సరిగ్గా లేని క్రమంలో ఆదివాసీ విద్యార్థులకు అంకిత భావంతో పనిచేసి మన్ననలు పొందారని, నేడు అన్ని మారుమూల గ్రామాలలో బీటీ రోడ్ల సౌకర్యం ఉన్నప్పటికి చర్ల మండలంలోని ఉంజుపల్లి, వద్దిపేట, పూసగుప్ప, చెన్నాపురం, పులి గుండాల గ్రామాలకు రహదారి సౌకర్యం లేదని ఉన్నత అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) వారు వారానికి మూడు రోజులు విధులకు అనుమతించాలని కోరడం కడుశోచనీయమని, ఇప్పుడిప్పుడే మారుమూల గ్రామాలలో ఆదివాసుల విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ అన్నారు. ఇకనైనా మీ సొంత అజెండా పక్కన పెట్టి ఆదివాసీల విద్యార్థుల



ఉన్నత విద్యకు కృషి చేయాలని కోరుతున్నామని అన్నారు. త్వరలో మారుమూల గ్రామాలలో పాఠశాలలోని విద్యార్థుల విద్యా స్థాయి మౌలిక సదుపాయాలపై అధ్యయనం చేయుటకు గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర బృందం పర్యటించి నివేదికను భద్రాచలం ఐటిఐ ప్రాజెక్ట్ అధికారికి, జిల్లా కలెక్టర్‌కి ట్రైబల్ వెల్ఫేర్ కమీషనర్ హైదరాబాద్ విద్యాశాఖ మంత్రికి తగు చర్యల నిమిత్తం అందజేయుట జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## సారపాకలో బిజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశం

సారపాక, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండలం కార్యవర్గ సమావేశంను సారపాక కార్యాలయంలో మండల అధ్యక్షులు సాయిశ్రీను ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరి రాజోజుల శ్రీనివాసచారి, పినపాక అసెంబ్లీ ఆర్గనైజర్ సెక్రటరి కొండి ప్రభాకర్, బిజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా సీతారాంనాయక్, మొరంపల్లి బంజార సర్పంచ్ దివ్యశ్రీ, కిసాన్ మోర్చా సీనియర్ నాయకులు గుగులోత్ బాలునాయక్, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ బిజ్జం శ్రీనివాస్‌రెడ్డి, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశగాని శ్రీనివాస్‌గౌడ్, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు దుప్పటి సురేష్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వెంకటేశ్వర్లు, కిసాన్ మోర్చా మండల అద్యక్షులు పాలం రవీందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బానోతు వినోత్ నాయక్, బీఎంఎస్ నాయకులు బిజ్జం అశోక్‌రెడ్డి, వై.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్ర విజవయవంతానికి ప్రణాళికలు



బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నందు కాంగ్రెస్‌పార్టీ మండల కమిటీ యంత్రాంగం నేతృత్వంలో నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ బాధ్యుల సమన్వయంతో నియోజకవర్గంలో త్వరలో జరిగే హాత్‌సేహాత్‌జోడో అభియాస్‌యాత్రపై సమీక్షా సమావేశం నిర్వహిస్తూ యాత్రను విజయవంతం చేసేలా కార్యాచరణ రూపొందించుకునేలా మండలం, అలాగే గ్రామాల వారీగా దిశానిర్ధేశ్యం చేసుకోవాలని, అందుకు గాను ప్రతిఒక్కరు ఐక్యతతో సమన్వయం చేసుకుంటూ యాత్ర విజయవంతానికై ముందుగాసాగాలని అన్నారు. టీపీసీసీ సభ్యులు తాళ్ళూరి చక్రవర్తి, చందా సంతోష్, కో.ఆర్డినేటర్‌కాటబోయిన నాగేశ్వరరావు, బట్టా విజయ్‌గాంధీ, జిల్లా మైనార్టీ మహ్మద్‌ఖాన్ నేతృత్వంలో దిశానిర్ధేశ్యం నిర్వహించగా మండల కిటీ నాయకులు మందానాగరాజు, వాసుదేవరావు, పూలపెళ్ళి సుధాకర్‌రెడ్డి, యాకూబ్‌పాషా, కణితి కృష్ణ, భజన సతీష్‌కుమార్, సర్పంచ్ పాయం వెంకటేశ్వర్లు,తాటి వీరాంజనేయులు, వైఎస్సార్ రెడ్డి, పిచ్చిరెడ్డి, నాగిరెడ్డి, రవీందర్‌రెడ్డి, నూపా సురేష్,కారం శ్రావణ్, జావీద్, గాదె విజయ్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ అనుబంధ సంఘాల ప్రతినిధులు యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో ప్రతిభ చాటిన భద్రాచలం గిరిజన గురుకులం బాలికలు

భద్రాచలం ప్రభాతవార్త:



ఇటీవల జరిగిన జేఈఈ మెయిన్స్ ఎంట్రన్స్ పరీక్షలో భద్రాచలం గిరిజన గురుకులం కళాశాలకు చెందిన విద్యార్థినిలు తమ ప్రతిభ చాటి జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్‌కు క్వాలిఫై అయ్యారు. మొత్తం ఎంట్రన్స్ పరీక్షకు 38 మంది హాజరు కాగా, ఇందులో 23 మంది బాలికలు అడ్వాన్స్‌కు క్వాలిఫై అవడం గమనార్హం. వీరిలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న బీ.హేమశ్రీ 84.529 పర్సంటైల్, జి.శైశల్య 79 పర్సంటైల్, బి.కావ్య 77.4 పర్సటైల్, కె.లక్ష్మి 70,7 పర్సంటైల్ సాధించారు. వీరికి టాప్ టెన్లఓ ఉన్న ఎన్ఐటిలలో ట్రిపుల్ ఐటీలలో సీట్లు వచ్చే అవకాశం ఉందని భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు తెలిపారు. మిగతా బాలికలు జేఈఈ అడ్వాన్స్ పరీక్ష రాయటానికి క్వాలిఫై అయ్యారని వెల్లడించారు. వీరిని శుక్రవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా అభినందించారు. వీరికి తర్ఫీద్ ఇచ్చినటువంటి అధ్యాపకులను ప్రిన్సిపాల్ ప్రశంసించారు. భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ గౌతమ్ పోట్రూ ఐఏఎస్ సూచనలు, సలహాలతో భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్, ఆర్‌సీఓ డేవిడ్‌రాజ్ ప్రోత్సాహంతో ఎప్పటికప్పుడు ఈ విద్యార్థినిలకు సరైన తర్ఫీదు ఇవ్వటం మూలంగా జేఈఈ మెయిన్స్‌లో వీరు ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ ఏం.దేవదాస్ పేర్కొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన శ్రీనృసింహా యాగం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



అహోబిలమఠం వేదికగా శ్రీనృసింహా సేవా వాహిని ఆధ్వర్యంలో లోక క్షేమం కోరుతూ అంగరంగవైభవంగా శ్రీనృసింహా యాగాన్ని సంస్థ వ్యవస్థాపకులు కృష్ణచైతన్య స్వామి ఆధ్వర్యంలో వందలమంది నృసింహా దీక్షాపరులు మరియు భక్తులతో కలిసి ప్రారంభించడం జరిగింది. మూడు రోజుల పాటు జరిగే ఈ యాగంలో ప్రతి రోజు లక్ష ఆవుపిడకలతో నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు చైతన్య స్వామి తెలిపారు. సకల దేవతా స్వరూపమైన గోవు యొక్క ప్రాముఖ్యత తెలియజేయాలనే ఉద్దేశ్యంతో గత ఆరు సంవత్సరాలుగా ఈ నృసింహా యాగాన్ని చేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభమైన యాగం భూలోక వైకుంఠాన్ని తలపింపేలా ఉన్నదని, ఒకవైపు నృసింహా దీక్షాపరులు నారసింహ మూల మంత్రజపం మరోవైపు రుత్వికులతో సాగుతున్న ఈ యాగం ఎంతోమంది భక్తులకరతాల ధ్వనులతో ఆలయ ప్రాంగణం అంతా మారుమ్రోగింది.



ఇంతటి మహోమాన్విత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని దేవదేవుని కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నృసింహా సేవా వాహిని బృందం, నృసింహా దీక్షాపరులు, వేదపండితులు శ్రీనివాసశర్మ, నవీన్‌స్వామి, శ్రీధర్‌స్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ప్రజాగోస బిజెపి భరోసా కార్నర్ మీటింగ్

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త:

భద్రాచలం బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు ములిశెట్టి రాంమోహన్‌రావు, శక్తి కేంద్రం ఇంచార్జ్ అన్నం హరీశ్ అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి అనుగుల రాకేష్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌ని గద్దె దింపి రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజార్టీతో భద్రాచలం నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగరవేయలని ప్రజలను, కార్యకర్తలను కోరారు. గ్రామపంచాయతీకి నిధులు కేంద్ర ప్రభుత్వం నిధులతోనే కట్టించాలని అన్నారు. సొమ్ము కేంద్రానికి సోకు కేసీఆర్‌ది అని అన్నారు. గ్రామాల్లో ఒకప్పుడు ఎరువుల బస్తాల కోసం రైతులు లైన్‌లో చెప్పులు పాస్బుక్కులు పెట్టి ఎదురుచూసేవారు. రైతులకు ఎరువుల బాధలు తీర్చేందుకు ఎప్పుడో మూతపడ్డ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని 6300 కోట్లతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ పున: ప్రారంభించారు అని అన్నారు. తెలంగాణలో ప్రజలు విద్యుత్ అవసరాలను తీర్చేందుకు రామగుండం ఎన్టీపీసీ ద్వారా 85 కోట్లతో 4000 మెగావాట్లతో ధర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని మంజూరు చేశారు. నరేంద్ర మోడీ ప్రజా వైద్యం కోసం బీబీ నగర్‌లో ఎయిమ్స్ అసుపత్రిని ప్రారంభించారు. పల్లె నుంచి పట్టణానికి అక్కడి నుంచి రాష్ట్రాలకు అనుసంధానం చేసే లింకు రోడ్లను మంజూరు చేసిన ఘనత బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానిదే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బంగారు తెలంగాణగా మారుస్తానని చెప్పి అదేవిధంగా దళితులకు మూడెకరాలకు సాగు భూమి ఇస్తానని, నిరుద్యోగులకు నిరుద్యోగ ప్రతి 3116 ఇస్తానని మోసం చేశారు. రైతులకు రూ.లక్ష రుణమాఫీ హామీ అమలు కాలేదు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ త్రినాధరావు, జాయింట్ కన్వీనర్ బిట్రగుంట క్రాంతికుమార్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీస్, రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు కోటేశ్వరి, చర్ల మండల అధ్యక్షులు కన్నయ్య, భద్రాచల మండల ప్రధాన కార్యదర్శి చెలుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షుడు సుదర్శన్, కిసాన్ మోరాన మండల అధ్యక్షులు జయరాజు, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఉపేందర్, ఓబీసీ నియోజకవర్గ మీడియా కన్వీనర్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలు ఇవ్వండి : సీపీయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త : సీపీయం పార్టీ బూర్గంపహాడ్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అర్బక్బర్ సాపాకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. 2021లో పోడు భూముల సర్వే చేసిన వారికి పట్టాలు ఇవ్వాలని, ఫారెస్టు అధికారులు బలవంతంగా పోడు రైతులు దగ్గర నుండి లాక్కున్న భూములను సర్వే చేసి పట్టాలు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా అర్హత కలిగిన నిరుపేదలకు స్థలం లేని వారికి డబుల్‌బెడ్‌రూం కట్టించి ఇవ్వాలని, ఇంటి స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు ఇవ్వాలని ఇంకా తదితర



డిమాండ్‌లను ఆ వినతిపత్రంలో కోరుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు భయ్యా రాము, బర్ల తిరుపతయ్య, నిమ్మల అప్పారావు, మిరియాల ఈశ్వరమ్మ, గన్నూరి సాయిబు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు సాగుచేస్తున్న ప్రతి ఒక్కరికి పట్టాలు ఇవ్వాలి

## -తహసిల్దార్ కార్యాలయం ముందు సీపీయం ధర్నా

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : పోడు భూమి సాగు చేస్తున్న ప్రతి ఒక్క రైతుకు పట్టాలు అందించాలని సీపీయం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు కొర్సా చిలకమ్మ, సరియం రాజమ్మలు మాట్లాడుతూ .. దుమ్ముగూడెం మండలంలోని 22 గ్రామపంచాయతీల పరిధిలో పోడు సాగుచేసుకుంటున్న రైతులందరికి పట్టాలు ఇవ్వాలని ఎన్నో సంవత్సరాలుగా భూమినే నమ్ముకుని బ్రతుకుతున్న, ధరఖాస్తులు




పెట్టుకున్న ప్రతి రైతుకు పట్టాలు అందించే బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని వారు గుర్తుచేశారు. ఫారెస్టు, పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. సర్పంచ్‌లు మిడియం జయమ్మ, పూనెం కనకదుర్గ, పెసా కమిటీ ఛైర్మన్ పున్నం వెంకటేశ్వర్లు, పూసం వెంకన్నబాబు, తుర్రం సుబ్బారావు, సోయం భూపతి, కారం కామయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోండి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తూరుబాక గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బొల్లి సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. తూరుబాక గ్రామపంచాయతీలోని అంబేద్కర్ కాలనీ ఎంపీపీఎస్ పాఠశాల యందు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య పరీక్షలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు డాక్టర్ గాయత్రి, సూపర్‌వైజర్ రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి రవి, పలువురు ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్‌లు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

# వేర్వేరు ఘటనల్లో రెండు చోట్ల అగ్నిప్రమాదం

## -సుమారు రూ.8 లక్షల ఆస్తి నష్టం

చర్ల, ప్రభాతవార్త: చర్ల మండలంలో శనివారం ఉప్పరిగూడెం దానవాయిపేట గ్రామాల్లో రెండు చోట్ల ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఈ ప్రమాదంలో సుమారు రూ.8 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించింది. ఉప్పరిగూడెం గ్రామంలో ఇర్పా ప్రశాంత్ ఇంట్లో





అర్ధరాత్రి విద్యుత్ షార్టు సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి ఇంట్లో ఉన్న సామాగ్రి మొత్తం అగ్నికి ఆహుతయ్యాయి. ఇంట్లో 50 బస్తాల ధాన్యం బంగారం రూ.లక్ష ఇతర సామాగ్రి కాలిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఉన్న ముఖ్యమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రయత్నించగా ప్రశాంత్‌కి చేతికి స్వల్ప గాయం అవ్వడంతో ప్రయత్నాన్ని విరమించుకున్నాడు. ప్రమాద విషయం తెలుసుకున్న సమీప గ్రామస్తులు మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికి ఎటువంటి ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. మరో ఘటనలో దానవాయిపేట గ్రామానికి చెందిన మడకం జోగయ్య అనే రైతు తన పొలంలో పత్తిపంట సాగు చేశారు. చేతికి అందిన పత్తి సుమారు పది బస్తాలు పొలంలో భద్రపరిచాడు. ఉదయం వచ్చి చూసేసరికి పూర్తిగా పత్తి కాలిపోయింది. ఈ ఘటన ఎలా జరిగిందో అర్థం కాలేదని రైతు వాపోయాడు. సుమారు రూ.60వేల పంట కాలి బూడిద కావడంతో రైతు కన్నీటి పర్యంతం అయ్యాడు.




# త్రివేణి విద్యార్థులను అభినందించిన జిల్లా జడ్జి శ్రీనివాసరావు

ఖమ్మం విద్యావిభాగం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :



ట్రూ ఇంజనీర్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఒలంపియాడ్ పరీక్షల్లో త్రివేణి విద్యార్థులు జిల్లా స్థాయిలో విజయం సాధించారు. విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటుగా మెమెంట్‌లను జిల్లా జడ్జి శ్రీనివాసరావు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను అందుకోవాలని, కష్టించి పనిచేయడం మాత్రమే విజయానికి దారి అని అన్నారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ లీగలన సర్వీస్ అథార్టీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జీ మహమ్మద్ అబ్దుల్ జావేద్ పాషా, పానెల్ అడ్వకేట్ ఇమ్మడి లక్ష్మీనారాయణ, ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ డైరెక్టర్ ఏ రామకృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ డా॥ గొల్లపూడి వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డా.తెల్లం వెంకట్రావుకు పరామర్శ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇటీవల అనారోగ్యానికి గురై శస్త్ర చికిత్సలు చేయించుకుని భద్రాచలంలో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.తెల్లం వెంకట్రావును పలువురు నాయకులు శుక్రవారం పరామర్శించారు. డా.వెంకట్రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో సీపీఐ నాయకుడు కుంజా శ్రీనివాసరావు, ఆకుల కృష్ణార్జునరావు, ముక్కెర రాంబాబు, ఎగ్గడి ప్రభాకర్, ఎగ్గడి నర్సింహారావు, ఆకుల లక్ష్మీపతిరావు, ఉన్నారు.

# రాజ్‌కుమార్‌ను వెంటనే కోర్టులో హాజరు పరచాలి

## -మావోయిస్టు ఆజాద్ పేరిట లేఖ విడుదల

చర్ల, ప్రభాతవార్త : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక పోలీసులు అదుపులోకి తీసుకున్న మావోయిస్టు పార్టీ సభ్యుడు రాజ్‌కుమార్‌ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం – అల్లూరిసీతారామరాజు డివిజన్ కమిటీ కార్యదర్శి ఆజాద్ పేరిట శుక్రవారం మండలంలో లేఖలు దర్శనమిచ్చాయి. పార్టీ కార్యకలాపాలలో భాగంగా వెంకటాపురం గ్రామానికి వెళ్ళగా గురువారం రాత్రి అక్కడ ఎటపాక పోలీసులు అరెస్టు చేశారని, రాజ్‌కుమార్‌ను ఆయనతో పాటు అరెస్టు చేసిన మరికొందరు గ్రామస్తులను తక్షణమే కోర్టులో హాజరు పరచాలని ఆ లేఖ ద్వారా కోరారు.

# కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా కాళేశ్వరం ప్రాజెక్టు..!

**- ర్రాష్టాన్ని దోచుకుంటున్న కేసీఆర్ - కేసీఆర్ కుటుంబానికి మాత్రమే బంగారు తెలంగాణ -బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షన్నరకోట్లు కేటాయించి కేసీఆర్ కమీషన్ల ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును తన ఖజానా నింపుకున్నాడని, ఆ ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎం అయ్యిందని బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆరోపించారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలపరిధిలోని శివునిపల్లి గ్రామంలోని వివేకానంద విగ్రహం వద్ద శివునిపల్లి శక్తికేంద్రం ఇన్‌చార్జి బూర్ల విష్ణు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్‌లో ప్రదీప్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బంగారు తెలంగాణ కేసీఆర్ కుటుంబానికి మాత్రమే అయినదయందని, సీఎం కేసీఆర్ అమలు కాని హామీలనిస్తూ ఎనిమిదేళ్లుగా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తు పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్షన్నరకోట్లు కేటాయించి కేసీఆర్ కమీషన్ల ద్వారా రాష్ట్ర ప్రజల సొమ్మును తన ఖజానా నింపుకున్నాడని, ఆ ప్రాజెక్టు కేసీఆర్ కుటుంబానికి ఏటీఎంగా మారిందన్నారు. కూట్లే రాయితీయనోడు ఏట్లో రాయితీసినట్లుగా రాష్ట్రంలోని ప్రజలు, నిరుద్యోగుల సమస్యలు తీర్చలేని కేసీఆర్ రాష్ట్ర ప్రజల డబ్బును దోచి టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి దేశాన్ని ఉద్ధరిస్తానని అనడం హాస్యాస్పదంగా ఉంద న్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలకు కేంద్రం నిధులు పంపిస్తుందని వాటిని కూడా జీపీలకు అందకుండా కేసీఆర్ కుట్రలు చేస్తు న్నాడని ఆగ్రహం వ్యక్తంచేశారు. రేషన్‌బియ్యం ఇస్తుందని, మరుగుదొడ్ల నిర్మాణానికి, నర్స రీలకు, డంపింగ్‌యార్డులకు నిధులు పంపిస్తుంది బీజేపీ ప్రభుత్వమని తెలిపారు. రాష్ట్ర ప్రజల సొమ్మును కేసీఆర్ దోచుకుంటు తన ఎమ్మెల్యేల నుకూడా దోచుకోమని ప్రోత్స హిస్తున్నాడని ఆరోపించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే సర్పంచ్ అయిన తన తమ్మునికి దళితబంధు ఇవ్వడం దారుణమనానన్నరు. మోదీ వల్లనే దేశరక్షణ ఉంటుందని అందుకే డబుల్ ఇంజన్ సర్కార్ రావాలంటే ప్రజలు బీజేపీకి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈనెల 25లోపు 83శక్తికేంద్రాలలో ఇన్‌చార్జిలు మీటింగ్‌లు ఏర్పాటు చేసి కేసీఆర్ బండారం బయటపెట్టి బీజేపీ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు రడపాక పవన్, పాలక్ పట్టెపల్లి శ్రీనివాస్, ప్రభారి వేముల అశోక్, కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి, ఇనుగాల యుగేందర్‌రెడ్డి, రాష్ట్రనాయకులు సుభాష్, బొక్క ప్రభాకర్, విజయరావు, యువమోర్చ జిల్లా నాయకులు పూంద్రు నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా యాత్ర



**పాలకుర్తి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్నర్ సమావేశం శుక్రవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో నిర్వహించారు. ఈసమావేశం శక్తికేంద్రం ఇన్‌చార్జి దొంగరి మహేందర్ ఆధ్వర్యంలో జరగగా మాజీ ఎమ్మెల్యే మారుతినేని ధర్మారావు హాజరై మాట్లాడుతూ డబుల్‌బెడ్ రూం ఇండ్లు, దళితబంధు ఇస్తామని చెప్పి మోసగించిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అలాగే రాష్ట్రంలో అమలయ్యే పథకాలు అత్యధికంగా కేంద్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. కార్యక్రమంలోరాష్ట్ర నాయకులు రామ్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడినడ, రమేష్, దామోదర్‌రెడినడ, పెద్దగాని సోమయ్య, నిరంజన్, రవికుమార్, పట్టణ అధ్యక్షులు సంపత్, సోమేశ్వర్, మహేష్, వెంకన్న, నజీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి రవిశంకర్ ప్రసాద్‌ను కలిసి బీసీనాయకులు



**కొడకండ్ల, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం నాయకులు కేంద్ర కమ్యూనికేషన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యూనియన్ మినిస్టర్ రవిశంకర్ ప్రసాద్‌ను ప్రముఖ బీసీ నాయకులు బొమ్మగాని విక్రమ్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో కలవడం జరిగింది. బీసీల కులగణన జనగణన విషయంపై పార్లమెంట్‌లో చర్చించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా రవిశంకర్ ప్రసాద్ స్పందిస్తూ తగిన అధ్యయనం చేసి నిర్ణయం తీసుకునేందుకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వినతిపత్రం అందించిన వారిలో పాడిశెట్టి వెంకన్న, తండా రమేష్, నక్క అశోక్‌యాదవ్, డి.నాగరాజు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయ సుందరీకరణ పనులు వెంటనే పూర్తిచేయాలి

**-అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్**



**పాలకుర్తి, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** సోమన్న ఆలయం లోని సుందరీకరణ పను లను వెంటనే పూర్తి చేయాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల దేశాయ్ అన్నారు. శుక్రవారం శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉత్సవాలు నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు భక్తుల సౌకర్యార్థం సానిటేషన్, క్యూలైన్స్, వీధిలైట్లు, మరుగుదొడ్లు, అంతర్గత రోడ్లు, తాగునీరు, గార్డెనింగ్ ప్లాంటేషన్, అభివృద్ధి సుందరీకరణ పనులు వెంటనే పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాతరలో విధులు నిర్వహించే సిబ్బంది షిఫ్టుల వారీగా విభజించుకోవాలని ఆయన అన్నారు. అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలని, జాతరలోగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, డీపీవో వసంత ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ పి.ఎనివాసరావు, ఈవో రజనీకుమారి, చైర్మన్ రామచంద్రయ్య శర్మ, సర్పంచ్ వి.యాకాంతరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లెం పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ


**లింగాలఘణపురం, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** స్నేహ యూత్ ఆధ్వర్యంలో మబ్బు క్రాంతికుమార్ అధ్యక్షతన శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లెం గ్రామంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు దాత మబ్బు పరుశరాం, లెక్చరర్ ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ మాజీ సర్పంచ్ మండల ఫోరం అధ్యక్షులు మార్పు శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ మన పాఠశాల పూర్వ విద్యార్థి మబ్బు పరుశరాం లెక్చరర్‌గా తాను చదువుకున్న పాఠశాలకు మేలు చేయాలని ఆలోచనతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించడం



చాలా గొప్ప విషయం అన్నారు. ఇప్పుడు చదువుతున్న విద్యార్థులు కూడా బాగా చదివి పాఠశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని కోరారు. కార్యక్రమంలో మబ్బు పరుశరాం మాట్లాడుతూ తాను చదివిన ఈ పాఠశాలకు ఈరోజు రావడం చాలా సంతోషకరంగా ఉందని, విద్యార్థులు అందరు బాగా చదివి పాఠశాల పేరును నిలబెట్టాలని, స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోని బాగా చదవాలన్నారు. ఎవరైతే పదవ తరగతిలో ప్రథమ స్థానంలో నిలుస్తారో వారికి ప్రోత్సహకంగా బహుమతులు ఇస్తామని, భవిషయత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌వీ రాష్ట్రనాయకులు మబ్బు కరుణాకర్, పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, యూత్‌సభ్యులు శాడ రాజు, కరుణాకర్, ప్రసాద్, అశోక్, నకీర్త మహేష్, కొండబోయిన మహేశ్, అనిల్‌రాజు, క్రాంతి, లక్ష్మణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అవినీతి పాలనను తరిమికొట్టాలి

**- బీజేపీ ర్రాష్టప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి**



**బచ్చన్నపేట, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అవినీతి పాలనను తరిమి కొట్టాలని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చడం లేదని బీజేపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్ర బీజేపీ పార్టీ పిలుపుమేరకు ప్రతి నియోజకవర్గంలో భాగంగా శుక్రవారం జనగామ నియోజకవర్గంలో ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా జనగామ నియోజకవర్గంలోని బచ్చన్నపేట మండల బీజేపీ అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పోచన్నపేట గ్రామంలోకార్నర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలోని అవినీతి పాలనను తరిమికొట్టాలని, ప్రజలకు ఇచినచన ఏ ఒక్కహామీని కూడా రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చడం లేదని వారు విమర్శించారు. యువతను నిరుద్యోగ భృతిపేరిట మోసం చేస్తున్నారని, అధిక కరెంటు చార్జీలు ఏసీడీల పేరుతో ప్రజల వద్ద అధికంగా వసూలు చేస్తూ ప్రజలను బీఆర్ఎస్‌ప్రభుత్వం దోచుకుంటుంద న్నారు. రాష్ట్రంలోని ఏ ఒక్క సర్పంచ్‌కు కూడా నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకునే విధంగా వ్యవహరిస్తుంద న్నారు. జనగామ నియోజకవర్గం ఒక భూ బకా సురుని చేతిలో బంధీ అయినదయందని, జనగా మలోని టీఆర్ఎస్‌నాయకులు అందరు కలిసి భూకబ్జాలు చేస్తు ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. వెంటనే టీఆర్ఎస్ పాలనను గద్దె దించాలని లేకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ కుటుంబం మొత్తం దోచుకుంటుందని అన్నారు. బీజేపీ తీసుకొనునతన్న ప్రతీ పథకాన్ని గ్రామ గ్రామాలలో పేద ప్రజలకు చేరవేస్తు వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అధికారంగా పనిచేయాలని ప్రతి కార్యకర్త వారు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బల్ల శ్రీనివాస్, కేపీఎల్ఎన్.రెడ్డి, ఉడుగుల రమేష్, బేజాడి బీరప్ప, అఫ్జల్, జూకంటి గణేష్, ఈర్ల నవీన్, ముక్కెర కరుణాకర్‌రెడ్డి, వెంకటేష్, నరేందర్‌రెడ్డి, బంగారు మహేష్, గద్దరాజు, మల్లారెడ్డి, జంజాల సురేష్, బోడ సతీష్, గద్ద శ్రీకాంత్, అచ్చయ్య, జూల మల్లేశ్, కదునూరి పాండు, దుగ్యాని తిరుపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నోరుఅదుపులోపెట్టుకుని మాట్లాడండి

**- కవితమ్మ సైనికులు దాడి చేస్తే తట్టుకోలేరు-కాంగ్రెస్ నేతలను హెచ్చరించిన బిఆర్ఎస్**



*ప్రభాతవార్తప్రతినిధి మహబూబాబాద్*

కాంగ్రెస్ నాయకులు మాట్లాడేటప్పుడు నిజాలు తులుసుకుని మాట్లాడాలి నోరు ఉందిగదా అని ఏదిపడితే అది మాట్లాడుతామంటే బిఆర్ఎస్ కార్యకర్తలు చేతులు ముడుచుని కూర్చోరని కవితమ్మ సైనికులంగా తాము దాడి చేస్తే తట్టుకోలేరని ఇప్పట్టికైనా పద్ధతి మార్చుకోవాలని బిఅర్ఎస్ నాయకులు హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యంపి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కనీస పరిజ్ఞానం లేకుండా బెల్లయ్యనాయక్ బలరాంనాయక్‌లు మాట్లాడారని 524పర్వే నెంబరులోఉన్న భూమిని కొని ఇండ్లు కట్టారని దీనికి నాటి కాంగ్రెస్ మున్సిపల్ పాలకవర్గం అనుమతి ఇస్తేనే నిర్మించారని కాని సర్వేనెంబరు 221లో ఉన్నట్లుగా తప్పుడు ప్రచారంచేశారని ఏ భూమి ఏ సర్వే నెంబరులో ఉందో తెలుసుకుని మాట్లాడాలని అన్నారు. పజలమధ్యఉంటూ ప్రజాదరణ పొందు తున్న గిరిజన మహిళ ఏకైక యంపి ని ప్రోత్సహించాల్సింది పోయి అవమాన పర్చే విదంగా మాట్లాడం ఏమిటని ప్రశ్నించారు. నాడు యంపి టికెట్ కోసం కాళ్లుపట్టుకుంది నిజంకాదా ఒకసారి గతాన్ని గుర్తుచేసుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి ఏలాంటి అవగహనలేకుండా మాట్లాడుతున్నాడని ప్రజలు చీకొడుతున్నారని తప్పుడు మాటలు మాట్లాడితే నాలుకలు కోస్తామన్నారు. విచారణకు తాము సిద్దంగా ఉన్నామని స్పష్టంచేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఅర్ఎస్ నాయకులు పర్కాలశ్రీనివాస్‌రెడ్డి, కె. ఎస్. ఎన్. రెడ్డి, రావుల రవిచందర్‌రెడ్డి, ముత్యం వెంకన్న, భూక్యాప్రవీణ్, నల్లాని నవీన్‌రావు, బోడ పృథ్వీరాజ్, బోడలక్ష్మన్, పొన్నాల యుగేందదర్, జిల్లా కోప్షన్ సభ్యులు మహబూబ్ పాష, ఎడ్లవేణు, టిఅర్ఎస్వి నాయకుడు గుగులోత్ రవి నాయక్, వార్డు కౌన్సిర్ బానోత్ హరిసింగ్, మానాది రాజేష్,, బానోత్‌రాము, గుర్రాల సురేష్, మైనార్టీ నాయుకులు షకీల్ తదితరులు ఉన్నారు.

## రెడ్యాపై ఆరోపణలు చెస్తే సూర్యునిపై ఉమ్మేసినట్లే

*డోర్నకల్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*



ఇటీవల హాథ్ సె హాథ్ యాత్ర పేరుతో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి డోర్నకల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి డి ఎస్ రెడ్యానాయక్‌పై అనుచిత వ్యాఖ్యలు చెయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంపిపి డి ఎస్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులతో కలసి ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రెడ్యానాయక్ కుటుంబ సభ్యులు అక్రమవ్యాపారాలు చెస్తూ అక్రమ సంపదను కుడబెట్టుకున్నారని నిరూపిస్తే రాజీనామలు చెస్తామని ఒకవేళ నిరూపిపంచకపోతే రేవంత్‌రెడ్డి ముక్కునెలకు రాయాలని అన్నారు. సర్పంచ్‌స్థాయి నుండి సమితి అధ్యక్షులుగా, ఆరుసార్లు ఎమ్మెల్యేగా ప్రజల దీవెనలతో ఎన్నికవుతూ నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ మచ్చలేని రెడ్యానాయక్‌పై చిల్లర ఆరోపణలు చెయడం సహించం అన్నారు. కాంగ్రెస్‌పార్టీలోనే నీకు వ్యతిరేకంగా నాయకులు ఉన్నారన్న సంగతి మర్చిపోయావా అని అంతేగాకుండా ఎంపి, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోతు కవితపై చేసిన ఆరోపణలను కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్యక్షుడు నున్న రమణ, జెడ్పీటీసీ కమలరామనాధం, సొసైటి చైర్మన్‌బిక్షంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు విద్యాసాగర్, రాంబాబు, మున్సిపల్ చైర్మన్ వాంకుడోతు వీరన్న, వైస్ చైర్మన్ కెశబోయిన కోటిలింగం, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# రెవంత్‌రెడ్డి వ్యాఖ్యిలపై మండిపడ్డ బీఆర్ఎస్

*కురవి,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*



ఇటీవల జిల్లాలో హాథ్ సె హాథ్ యాత్ర పేరుతో గత రెండు రోజుల క్రితం డోర్నకల్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలల్లో పర్యటించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపి అనుముల రెవంత్‌రేడ్డి బిఆర్ఎస్ నేతలు, డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్, ఎంపి మాలోతు కవితపై చెసిన అనుచిత వ్యాకృలను తీవ్రంగా కండిస్తున్నామని బిఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, తోట లాలయ్య, దొడ్డ గోవర్ధన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత నలబై సంవత్సరాల నుండి సర్పంచ్‌గా, సమితి అధ్యక్షునిగా, 6సార్లు ఎమ్మెల్యేగా ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన నాయకుడు రెడ్యానాయక్‌ని మిల్లర్ల వద్ద కమీషన్లు, ఇసుక దందాలకు పాల్పడి హైద్రాబాద్‌లో ఐదు ఎకరాల భూమిని కొన్నాడని అనడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ఓటుకు నోటు కేసు ద్వారా రేవంత్‌రెడ్డి తానకు తానే రాజకీయ బ్రోకర్ అని నిరూపిం చుకున్నాడని విమర్శించారు. ఇప్పటికైనా నోరు అదుపులో పెట్టుకొవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో నాయకులు బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు గుగులోతు రవి, ఎంపిటిసి భాస్కర్, దేవాలయ చైర్మన్ బాదావతు రామునాయక్, గుడిబోయిన రాంచంద్రయ్య, బాదావతు రాజునాయక్, కొనతం విజయ్, బెదద వీరన్న, సంగెం భరత్, పెద్దబోయిన శ్రీశైలం, బానోత్ రమేష్, తేజావత్ అమ్మి, కరుణాకర్, రమేష్, మధు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి వాటా తోడ్పాటు



*మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*

సమాజంలో ప్రతి ఒక్కరు తమకు తొచిన సహాయ సహకారాలు విద్యార్థుల చదువులకు అందించినట్లైతే వారికి ఎంతో భవిష్యత్తు ఉంటుందని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు కల్లెం వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని అమనగల్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం పౌష్టిక ఆహారాన్ని వాటా కమిటీ ఆధ్వర్యంలో సుమారు రూ. ఇరువైవేల రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. వాటా వ్యవస్థకుడు వంశిరెడ్డి, ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మిత్రులు వంగ శశికుమార్‌రెడ్డి, మారం మధుకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఈ సాహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు డి. వెంకన్న, బలాష్టి రమేష్, సదానందం, ఎస్. కవిత, జనార్ధన్, బలాజి, యుగేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అవార్డులకు దరఖాస్తులు చెసుకోవాలి

*మహబూబాబాద్(నెహ్రూసెంటర్),ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక, ఆర్థిక, సాధికారత రంగాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు రాష్ట్రస్థాయి అవార్డులను ప్రదానం చెయనున్నట్లు జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి పూల నర్మద శుక్రవారం ఒక ప్రకటలో తెలిపారు. ఆసక్తిగల మహిళలు ఆన్‌లైన్ ద్వారా, మహిళ శిశుసంక్షేమ శాఖ కార్యాలయంలో ఈ నెల 20తేదీ లోపు చెసుకోవాలని సూచించారు.

## దూరపుచూపు వారికి కంటి అద్దాల పంపిణీ



**మహబూబాబాద్‌రూరల్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:** ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెపట్టిన కంటివెలుగు కార్యక్రమంలో పరీక్షలు నిర్వహించిన దూరపు చూపు ఉన్నవారికి శుక్రవారం కంబాలపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో సర్పంచ్ సంద వీరన్న, వైద్యులు సుదీర్‌నాయక్ కంటి అద్దాలను పంపిణీ చెశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వేణు, ఎఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, గ్రామపంచాయతీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు

*మహబూబాబాద్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*

విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సును ఈ నెల 13న మధ్యాహ్నం ఒంటిగంటకు జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఆవరణలో టిఎస్ఎన్‌పిడిసిఎల్ ఆపరేషన్ సర్కిల్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించడం జరుగుతుందని పౌరసంబందాల శాఖ జిల్లా అధికారి కార్యాలయం నుండి శుక్రవారం ఒక ప్రకటన వెలువడింది. విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సమస్యలను తెలుసుకునే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని సూచించారు.


## ఎర్రబెల్లిని విమర్శించే స్థాయి రేవంత్‌రెడ్డికి లేదు



*తొర్రూరు,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ధి పరిచి జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్‌రావును విమర్శించేస్థాయి రేవంత్‌రెడ్డికి లేదని తొర్రూరు ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జిల్లాపరిషత్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ మంగలంపల్లి రాంచంద్రయ్యలు విమర్శించారు. హాథ్ సె హాథ్ యాత్రలో భాగంగా రేవంత్‌రెడ్డి మంత్రి ఎర్రబెల్లిపై చెసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఓటమి ఎరుగని ఎర్రబెల్లిని రేవంత్‌రెడ్డి దుర్భషలాడడం సిగ్గుచెటన్నారు. 70సంవత్సరాల్లో కాంగ్రెస్ చేయలేని అభివృద్ధిని కేవలం ఎనిమిది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపెట్టిందన్నారు. రేవంత్‌రెడ్డి ఎన్ని యాత్రలు చేసినా చివరకు గెలిచేది బిఆర్ఎస్‌పార్టీనే అని ధీమా వ్యక్తం చెశారు. ఈ సమావేశంలో నాయకులు రామిని శ్రీనివాస్, నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, జీనుగ సురేందర్‌రెడ్డి, గుగులోత్ శంకర్, జలీల్, నర్సయ్యా, అంకుష్, కొమురయ్య, బాలకృష్ణ, సంపత్, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## మున్నేరువాగు ప్రక్కన గుర్తుతెలియని మృతదేహం



*డోర్నకల్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*

గుర్తు తెలియని మృతదేహం మండల శివారు ప్రాంతంలోని మున్నేరువాగు ప్రక్కన శివాలయం వెనుకభాగంలో లభించిందని సిఐ వెంకటరత్నం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చెరుకొని పరిశీలించగా గుర్తు తెలియని మృతదేహం పూర్తిగా కుల్లిపోయి ఉండగా ఎరువుకలర్ టీషర్ట్, నలుపురంగు అండర్‌వెర్, కుడిచెతికి దారం, ప్లాస్టిక్‌బ్యాండు, కుడికాలుకు దారం, ప్రక్కనే నలుపురంగు లోయర్ ఉందని ఈ సమాచారం తెలిసిన వారు ఉంటే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## ఎమ్మెల్యే రెడ్యా అభివృద్ధి కొరకే పార్టీ మారారు

*మరిపెడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*

డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌పార్టీలో చెరారని ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిధి గృహంలో ఆమె మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ 45సంవత్సరాల రాజకీయ చరిత్రలో ప్రజలకు సెవచేశారే తప్పా భూకబ్జాలు, రేషన్‌దందా, బెల్లం వ్యాపారాలు చెయలేదన్నారు. నియోజవర్గ అభివృద్ధిని జీర్ణించుకోలేని రేవంత్‌రెడ్డి నిరాదారణ ఆరోపణలు చెయడం సరికాదన్నారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, సొసైటి చైర్మన్ చాపల యాదగిరిరెడ్డి, కుడితి మహేందర్‌రెడ్డి, వెంకన్న, కాలునాయక్, శ్రీనివాస్, రఘు, అశోక్‌రెడ్డి, జనార్ధన్, ముఖేష్, భరత్‌కుమార్, శ్రీనివాస్‌రావు, హరినాయక్, పద్మ, వెంకన్న, అనుష, లక్‌పతి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ దరఖాస్తు దారునికి పోడు హక్కుపత్రాలు ఇవ్వాలి





*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*
దరఖాస్తు చేసుకున్న ప్రతీ పోడు సాగుదారుడికి హక్కుపత్రాలు ఇవ్వాలని, అటవీ హక్కుల చట్టం పటిష్టంగా అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. శక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోడు సమస్యలపై ప్రదర్శన నిర్వహించి అనంతరం తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ఏజెన్సీలో గిరిజనులకు, ఇతర పేదలకు పోడు భూమే దిక్కని కావున వారికి హక్కుపత్రాలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా పోడు సాగుదారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చిరంజీవి, సత్యనారాయణ, గంగరాజు, జోగారావు, రాజబాబు, తమ్మయ్య, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

దమ్మపేటలో:
పోడు భూములకు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా సాగు చేసుకునే రైతులందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని సిపిఎం దమ్మపేట మండల కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం దమ్మపేటలో ప్రదర్శన జరిపి తహాశీల్దార్ కార్యాలయంలో సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పోడు సాగుదారులకు హక్కుపత్రాలు ఇచ్చి ధరణిలో లోపాలను సరిచేయాలన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా 200ల రోజులు పనిదినాలు కల్పించాలని, రోజు కూలి రూ.600లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మినారాయణ, రావుల శోభన్‌బాబు, కేశవరావు, కొలికపోగు శ్రీనివాసరావు, పోలమ్మ, ధర్మయ్య, గోపిరాజు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలు



*దమ్మపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
కేంద్రంలో మోడీ ప్రభుత్వం, రాష్టంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని సిపిఐ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కార్యాయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 9సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేదన్నారు. దళితబంధు అందరికి ఇవ్వాలని, గిరిజన బంధు కూడా అమలు చేయాలని, రైతులకు ఒకలక్ష రుణమాఫీ చేయాలని, నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలని, స్వంత స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు ఇవ్వాలని, దమ్మపేటలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో సిపిఐ పార్టీ బలోపేతం చేయాలని ఇందుకు అందరూ శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె దస్తగిరి, సంకుపాక ధర్మ, బెజవాడ రాము, నల్ల ప్రసాద్, దొంగ లక్ష్మినారాయణ, శివన్నారాయాణ, ఎస్‌కె జానీ, కృష్ణవేణి, జాన్‌బీ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మెచ్చా

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*



అశ్వారావుపేట నియోజకవర్గంలో గల పలు సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న ఆయన అనంతరం మంత్రిని కలిసి అశ్వారావుపేట నియోజకవర్గంలో పంట పొలాలకు విద్యుత్ సరఫరా, ఇతర సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

## తహాశీల్దార్‌కు ప్రజాపంథా వినతి



*అశ్వారావుపేట టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన అటవీ సంరక్షణ నియమాల 2022 బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ సిపిఐ ప్రజాపంథా నాయకులు డిమాండ్ చేశారు. ఈ నేపధ్యంలో ప్రజాపంథా ఆధ్వర్యంలో ప్రదర్శన చేసి స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నూతన అటవీ సంరక్షణ నియమాల వల్ల అటవిలో నివసించే ఆదివాసీలు సర్వస్వం కోల్పోతారని, ఆదివాసీల జీవనానికే పెను ప్రమాదంగా మారనుందని అన్నారు. అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టే విదంగా తీసుకువచ్చిన ఈ నియమాలను ఉపసంహరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోకినేపల్లి ప్రభాకర్, వి బుచ్చిరాజు, లక్ష్మణ్‌రావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## మధిర జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి



*మధిర, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :*
మధిర నియోజకవర్గ కేంద్రంలో గత 20సంవత్సరాల నుంచి జర్నలిస్టులగా పనిచేస్తున్న విలేకరులకు ఇండ్ల స్దలాలు ఇవ్వాలని కోరుతూ శుక్రవారం స్దానిక తహాశీల్దార్ రాంబాబుకి జర్నటిస్టుల ఇల్లు, ఇండ్ల స్దలాల సాధన కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన విధంగా అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్దలాలు ఇవ్వాలని జర్నలిస్టులు కోరారు.

## నారాయణపురంలో యాదవ సంఘ నూతన కమిటీ



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో అఖిల భారత యాదవ సంఘ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కమిటి ఆదేశాల మేరకు శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ నూతన అధ్యక్షునిగా మిండ పెద్ద దుర్గారావు ఎన్నికయ్యారు. అదే విధంగా ప్రధాన కార్యదర్శిగా మిండ వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షులుగా బాసిబోయిన సత్యం, కోశాధికారిగా నరదల నర్సయ్య, ప్రచార కమిటీ సభ్యులుగా నరదల సునీల్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

## పేట చేరిన భక్తుల పాదయాత్ర



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకునేందుకు గాను కాకినాడ భక్తులు తలపెట్టిన ద్వాదశ భద్రాచల రథోత్సవ పాదయాత్ర శుక్రవారం అశ్వారావుపేటకు చేరుకుంది. శ్రీ సీతారామచంద్రస్వామి దివ్యరథోత్సవ పాదయాత్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 4న చేపట్టిన పాదయాత్ర 7వ రోజుకి అశ్వారావుపేట చేరుకోగా 13వ తేదీ నాటికి భద్రాద్రి చేరుకోవడం జరుగుతుందని సభ్యులు తెలిపారు. ఈ పాదయాత్రలో దాదాపు 320 మంది భక్తులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
అశ్వారావుపేట ఆర్యవైశ్య సంఘం, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో ఓ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. మండలంలోని తిరుమలకుంటకు చెందిన తుమ్మలపల్లి శేషగిరిరావు అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపధ్యంలో రూ.15వేలు సేకరించి స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బాధితుని కుమారుడికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భోగవల్లి రాంబాబు, శీమకుర్తి సుబ్బారావు, సంకా ప్రసాద్, కొణిజర్ల ఉమామేశ్వరావు, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో ప్రజా గోస-బిజెపి భరోసా



*దమ్మపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*
మండల కేంద్రం దమ్మపేటలో 141, 142 బూత్ కమిటీల ఆధ్వర్యంలో ప్రజా గోస-బిజెపి భరోసా కార్నర్ మీటింగ్‌ను నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి హాజరై మాట్లాడుతూ కెసిఆర్ కుటుంబ పాలన ప్రజలకు తెలియజేసి కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని అన్నారు. రాష్టంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి ఇప్పుడు దాని ఊసే ఎత్తట్లేదని అన్నారు. కెసిఆర్ దొరలాగా తన పాలన సాగిస్తున్నాడని దుయ్యబట్టారు. బిజెపి రాష్టంలో అధికారంలోకి వస్తే విద్య, వైద్యం ఉచితమని అన్నారు. నియోజకవర్గ నాయకులు భూక్యా ప్రసాదరావు మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి కోసం వచ్చే నిధులు అన్నీ కేంద్రం నుంచి వస్తున్నాయని కాని రాష్ట్ర ప్రభుత్వం వారు ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గొట్టిపుల దుర్గ శ్రీనివాస్‌రావు, మండల అధ్యక్షులు దారా నాగేశ్వరావు, బొజ్జూరి శ్రీను, ఉడతనేని విశ్వేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష

*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*



ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు శుక్రవారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు హాజరై పరీక్ష వ్రాశారు. సందర్భంగా ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి షేక్ ఖాసీం మాట్లాడుతూ త్వరలో జరగనున్న వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులను ముందస్తుగా ఎటువంటి భయం లేకుండా ఉండేందుకు గాను ఈ పరీక్ష నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాత్విక్, ప్రసాద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటిని విమర్శించే స్థాయి మీకు లేదు

## -చిల్లర మాటలు మానుకో.. ప్రజలే గుణపాఠం చెప్తారు-ప్రతిఘటనకు సిద్ధమే : పొంగులేటి వర్గీయులు



*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10*

మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని విమర్శించే స్తాయి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమాశంకర్‌కు లేదని,చిల్లర మాటలు మానుకో లేకపోతే ప్రజలే గుణపాఠం చెప్తారని సింగరేణి మండల పొంగులేటి వర్గీయులు ఇమ్మడి తిరుపతిరావు, నర్సింగ్ శ్రీనివాసరావు, బానోతు దేవ్లా నాయక్, అజ్మీర నరేష్‌నాయక్, ఎండి హనీఫ్‌లు అన్నారు. కారేపల్లిలోగల వైఎస్ఎన్ గార్డెన్‌లో శుక్రవారం పొంగులేటి వర్గీయులు విలేకరుల సమావేశం నిర్వహించారు. మల్లెల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో మాజీ ఎంపి పొంగులేటికి పెరుగుతున్న జనాదరణను చూసి తట్టుకోలేక బిఆర్ఎస్ నేతలు తమ అక్కసు వెళ్లిబుచ్చుతున్నారన్నారు. కారేపల్లిలో గురువారం బిఆర్ఎస్ అధ్యక్షులు ఉమాశంకర్ ప్రెస్‌మీట్‌లో చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కుటిల కుతంత్ర రాజకీయాలు చేసేది నీవని, పొంగులేటిపై ప్రేమ, అబిమానంతో తాము పనిచేస్తున్నామని తెలుపుతూ పారదర్శక రాజకీయాలకు తాము సిద్దంగా ఉంటామని కోటమైసమ్మ తల్లి దేవాలయంకు వచ్చి ప్రమాణం చేసేందుకు సిద్దంగా ఉండాలన్నారు. మీ స్థాయి మరచి మాట్లాడుతున్నావని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపితోపాటు 3 ఎంఎల్ ఏల స్తానాలు గెలుచుకుని కేవలం ఉమ్మడి జిల్లాల అభివృద్ధి కోసం పొంగులేటి బిఆర్ఎస్‌లో చేరారన్నారు. పార్టీలో ఎన్నో అవమానాలు కలిగినా ప్రజాక్షేత్రంలోనే తిరుగుతూ వాటిని భరిస్తూ నేడు జనాల్లోకి వచ్చినట్లు చెప్పారు. పొంగులేటి వెనుకాల ప్రజాసైన్యం ఉందని గుర్తుంచుకోవాలన్నారు. రాజకీయ పరంగా విమర్శలు చేసుకోవచ్చని వ్యక్తిగత దూషణలకు పాల్పడితే భారీ మూల్యం చెలి ంచుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. 2014, 2018లో ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ భవిష్యత్ ఏంటో అందరికీ తెలుసునని గుర్తు చేసారు. నేడు ఎంఎల్ఏ చుట్టూ ఉన్న నాయకులు గతంలో ఇండిపెండెంటెగా పోటీచేసిన రాములు నాయక్ చుట్టూ ఉన్నారా అని ప్రశ్నించారు. కేవలం స్వార్ధం కోసం ఎంఎల్ఏను ఉపయోగించుకుంటున్నారని ఆరోపించారు. పదవి ఉన్నా లేకపోయినా ప్రజలకు అండగా నిలుస్తూ కష్టాలలో మమేకమై సహాయ సహకారాలు అందిస్తున్న పొంగులేటిని అనే స్థాయి నీకెక్కడుందన్నారు. గతంలో ఇండిపెండెంట్‌గా రాములు నాయక్‌ను గెలిపించుకునే క్రమంలో తెరాసకు రాజీనామా చేసి రాములు నాయక్‌ను గెలిపించుకున్నామన్నారు. మా కష్టార్జితంతోనే ఎంఎల్ఏ గెలిచారని, అపుడు మీరెక్కడ ఉన్నారో గుర్తుంచుకోవాలన్నారు. ప్రజా క్షేత్రంలో మా బలమేంటో నిరూపించుకుంటామని అనవసరంగా వ్యక్తిగత దూషణలకు పాల్పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు శ్రీనునాయక్, ఈశ్వరీ నందరాజ్, గణపారపు లక్ష్మీనారాయణ, పాలిక లింగయ్య, సైదులు, మల్లేష్, మజీదు పాషా, ఆదెర్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం దిశగా ప్రతి ఒక్కరు పనిచేయాలి





*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10*

సబ్బండ వర్గాలను ఏకం చేసి బహుజన రాజ్యస్తాపనే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని తెలంగాణ గౌడ సంఘ జెఎసి రాష్ట్ర అధ ్యక్షులు నర్సాగౌడ్, జాతీయ కార్యదర్శి సిద్దిరాములు అన్నారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ విగ్రహాన్ని గౌడ సంఘం నేతలు అవిష్కరించారు. కారేపల్లి ప్రదాన వీధుల్లో గౌడ సంఘ మహిళలచే నృత్యాలతో బోనాలును ఊరేగింపుగా నిర్వహించి వారి కులదైవమైన పరమేశ్వరుడికి బోనాలు సమర్పించారు. అనంతరం గౌడ జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్బంగా జరిగిన సబలో నేతలు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గౌడలు సమస్యలు ఎదుర్కోంటున్నారని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలన్నారు. తెలంగాణ సాధనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసమై పనిచేసి జైలుకు వెళ్లింది గౌడసంఘం నేతలే అని గుర్తుచేసారు. గౌడలు ఏ రాజకీయ పార్టీ నేతలైనా అన్ని రంగాల్లో సముచిత స్తానం కల్పించే దిశగా పోరాడాలన్నారు. రాబోయే రోజుల్లో అందరూ ఐక్యంగా పోరాడాలని, పాపన్న పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. సంఘ సంక్షేమ విషయాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి అవలంబ స్తున్నాయన్నారు. ప్రతి ఒక్క గౌడ యువత చరిత్రను సృష్టించేవిదంగా ఎదగాలన్నారు

**దాతలకు సన్మానం**

సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని రూ. 20వేల వ్యయంతో అందించిన కాసగాని ఉపేంద్రగౌడ్ కుటుంబసబ్యులను సంఘం నేతలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘ గౌరవ సలహాదారు అమరగాని వెంకన్నగౌడ్, గౌడ యువజన సంఘ రాష్ట్ర అధ ్యక్షులు కిరణ్‌కుమార్ గౌడ్, ఉపాద్యక్షులు మోతుకూరి సంజీవీగౌడ్, కిరణ్‌గౌడ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా రామారావుగౌడ్, గడ్డం ఉపేందర్‌గౌడ్, సింగరేణిమండల అధ్యక్షులు హరీష్ గౌడ్, బంధం వీరబాబు, నాయకులు డంకెన రవీందర్‌గౌడ్, పోలగాని శ్రీనివాసగౌడ్, తాళ్లూరి చంద్రయ్య, ఆకెళ్లరవి, రమేష్, శ్రీను, పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మదన్‌లాల్



*వైరా, ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో వేముల రత్నాకర్ సోదరుడు వేముల కరుణాకర్ వివాహ వేడుకల్లో వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ హాజరై నూతన దంపతులైన కరుణాకర్, ప్రసన్నకుమారిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఆదినారాయణ, మాదినేని దుర్గాప్రసాద్, మేదరమెట్ల శ్రీనివాసరావు, కొత్తా వెంకటేశ్వరరావు, నల్లబోలు వెంకటరెడ్డి, ఏలూరు నర్సింహారావు, యంనద్రాతి గోపాలరావు, ముదిగొండ పుల్లయ్య, ముదిగొండ వెంకటనారాయణ, కారుకొండ బోస్, మాచర్ల నరేష్, కొమ్ము సైదులు తదితరులు పాల్గొన్నారు.



## కూరగాయల సాగుపై అవగాహన

*వైరా, ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*

వైరా కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయం అలాగే కూరగాయల సాగుపై అవగాహన కల్పించారు. వంద రోజులు పూర్తి చేసుకున్న ఉపాధిహామీ కూలీలకు ఉన్నతి పథకం ద్వారా డిఆర్‌డిఏ,కృషి విజ్ఞాన కేంద్రం వారి ద్వారా ఇచ్చే ట్రైనింగ్‌లో భాగంగా శుక్రవారం జరిగిన అవగాహన కార్యక్రమానికి జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు షేక్ లాల్‌మహ్మద్ మాట్లాడుతూ నేటి వరకు మీరు నేర్చుకున్న నైపుణ్యాన్ని మీతో పాటు పక్కవారి కూడా తెలియజేసి అందులో మీరు విజయం సాధించినప్పుడే ట్రైనింగ్‌కి సార్ధకత ఉంటుందని అనాననరు. ఈ కార్యక్రమంలో కెవికె డాక్టర్




## మూడు నిముషాల పర్యటన...మూడు గంటల నిరీక్షణ



*కారేపల్లి, ప్రబాతవార్త, ఫిబ్రవరి 7*

రాష్ట్ర పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్రలో బాగంగా కామేపల్లి పర్యటన ముగించుకుని వెళుతున్న క్రమంలో కారేపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద కేవలం 3 నిముషాలు మాత్రమే ప్రజలకు అబివాదం చేస్తూ ఇల్లందుకు వెళ్లారు. రేవంత్‌రెడ్డి కారేపల్లి వస్తున్న వార్త తెలుసుకున్న ప్రజలు భారీ సంఖ్యలో మూడు గంటలకు పైగా బస్టాండ్‌సెంటర్ వద్ద నిరీక్షించారు. తమ నాయకుడు ప్రసంగిస్తారని ఎంతో ఆశగా చూసిన కాంగ్రెస్‌శ్రేణుల్లో నిరుత్సాహం నెలకొంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, వైరా నియోజకవర్గ ఇంచార్జి రామ్మూర్తి నాయక్, మండల పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, ఎంపిటిసి భూక్యా పార్వతి, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10*

రైల్వే కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి మండలం మాదారం డోలమైట్‌మేన్ గేటు ముందు శుక్రవారం సిఐటియు ఆధ్వర ్యంలో కాంట్రాక్టు కార్మికులు గంటకు పైగా ప్లే కార్డులతో నిరసన తెలిపారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మైన్స్ యాజమాన్యానికి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్బంగా సిఐటియు నేత జి నరసింహారావు, ఖైరుద్దీన్, ఎన్డీ కార్యదర్శి వై ప్రకాష్‌లు మాట్లాడుతూ డోలమైట్ మైన్‌లో గత 30 ఏళ్లుగా రైల్వే కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారన్నారు. అయితే వారికి 26 రోజుల పనిదినం కల్పించటంతోపాటు ఉద్యోగ భద్రత, చట్టభద్రత హక్కులు కలి ్పంచాలని డిమాండ్ చేసారు. నెలలో పనిదినాలను తగ్గించటం వల్ల కార్మికులు తమ కుటుంబాల పోషణ ఇబ్బంది కరంగా మారిందన్నారు. డోలమైట్ యాజమాన్యం కార్మికుల న్యాయమైన కోర్కెలను పరిశీలించాలని సూచించారు. రైల్వే కాంట్రాక్టు కారి ్మకులకు ప్రతి నెల 26 రోజుల పనిదినం ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బి వీరు, ఎస్‌కె ఇబ్రహీం, బాదావత్ కృష్ణ, బానోతు వీరు. ఇస్లావత్ హుస్సేన్, వీరన్న, కళావతి, లక్ష్మీనారాయణ, ఇబ్రహీం,ప్రసాద్, మీరా , అజ్మీర హరి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన గిరిజన సంఘ నేతలు

*కారేపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10*



భాగ్యనగరతండా పోలంపల్లి తండాలలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కేంద్రాన్ని శుక్రవారం గిరిజన సంఘం నేతలు భూక్యా వీరభద్రం, అజ్మీర శోభన్‌నాయక్, ఉసిరికాయల పల్లి సర్పంచ్ బానోతు బన్సీలాల్‌లు సందర్శించారు. కంటి వెలుగు పథకం గురించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కలి ్పంచాలన్నారు. కంటి చికిత్స నిమిత్తం వైద్య బృందం పేర్లు నమోదు చేసి వైద్యశాఖకు పంపిస్తున్నామని తెలుపుతున్నా కంటి శస్త్ర చికిత్స ఎపుడు చేస్తారనేది స్పష్టత లేక కంటి రోగులు బాధపడుతున్నట్లు చెప్పారు.

# బాబా వార్షికోత్సవంలో పాల్గొన్న ఎంపీ బండిపార్థ సారథి

**సత్తుపల్లి, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:**
వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామంలోగల శ్రీ సాయిబాబా ఆలయ వార్సి కోత్స వ వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ వార్షికోత్స వ వేడుకలలో ప్రముఖ వ్యాపారవేత్త, హెటిరో డ్రగ్ అధినేత, సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్,టిటిడీ కమిటీ సభ్యులు, ఎంపీ బండి పార్థసారథిరెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని బాబాకు నిర్వహించినటువంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఎంపీ బండి పార్థసారథిరెడ్డితోపాటు ఈ స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



బాబాకు ప్రత్యేక పూజలు అభిషేకాలు, అర్చనలతోపాటు బాబా వారిని పల్లకిలో ఊరేగింపు సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, సర్పంచ్ బూరుగు నాగేశ్వరరావు, ఎంపీటీసీ భూలక్ష్మి, జి ల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మ చైర్మన్



శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఎం. వెంకటరెడ్డి, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, ఎండివో వీరేశం,అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రకు ఘన స్వాగతం

**తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**
ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు రాహుల్‌గాంధి జోడో యాత్ర స్ఫూర్తితో మాజీ మంత్రి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, ఎగ్జిక్యూటివ్ కమిటి సభ్యులు సంభాని చంద్రశేఖర్ సత్తుపల్లి నియోజకవర్గంలో మొదటి విడతలో భాగంగా 5వ రోజు శుక్రవారం మండల పరిధిలోని తల్లాడ, మల్లారం, ముద్దునూరు గ్రామాలలో హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రకు గ్రామస్థులు కోలాట నృత్యాలతో, డిజే పాటలతో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి, గడప గడపకు తిరుగుతూ రాహుల్‌గాంధి సందేశ కరపత్రాన్ని ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, స్టేట్ ఎస్సీ డిపిటి



కన్వీనర్ కొండూరు కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దబోయిన దుర్గా ప్రసాద్, మండల బీసీ సెల్ అధ్యక్షులు రాఘవులు, కేవి నాయుడు, మాజీ అధ్యక్షులు నాగిరెడ్డి, మండల మైనార్టి సెల్ అధ్యక్షులు నాజర్, మండల ఎస్టీ సెల్ అంజినాయక్, ఎర్రి కృష్ణారావు, జమాల్, దుగ్గినేని గోపయ్య, నున్నా సాందీపులు, కోనాటి సత్యం, ఆగస్టిన్, గోవిందు బుజ్జి, మరియన్న, పుట్టా వెంకట నారాయణ, కొల్లిపాక వెంకట రామయ్య, షేక్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

**కల్లూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**
జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విదార్థులైన బొల్లం తరుణ్ (72%), దొడ్డా శ్రీహర్షిత (70%), పసుమర్తి జీవన్ (63%)లను కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కుతుంబాక శ్రీనివాసరావు, తోపుదు బండి ఫౌండేషన్ చైర్మన్ సాధిఖ్ అలి అభినందించారు. ఈ సందర్భంగా సాధిఖ్ అలీ మాట్లాడుతూ ప్రతి రోజు ప్రవేశ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు అల్పాహారాన్ని అందిస్తానని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు



ట్యూషన్ ఫీజు కూడా చెల్లిస్తానని హామి ఇచ్చారు. నీట్ కోసం ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు మెటీరియల్‌ను కూడా అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఏ. తిరుపతిరావు, షేక్ అతహార్ అలి, దారా ప్రమీల, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు

**తల్లాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**
మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామపంచాయితీలో ఈజీఎస్ గ్రాంట్ నుండి సుమారు రూ. 10 లక్షల విలువతో కూడిన వ్యయంతో గ్రామాభివృద్ధికి గ్రామాల్లో రోడ్ల నిర్మాణం కొరకు శుక్రవారం గ్రామ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి అధ్యక్షతన పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే మల్సూరు తండా గ్రామపంచాయితీలో సర్పంచ్ మాలోతు కళ్యాణి, స్థానిక నాయకులచేత నిర్వహించబడుతున్న సంయుక్త ఆధ్యాత్మిక దేవాలయాల ప్రథమ వార్షికోత్స వ వేడుకలు వైభవంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్,



లక్ష్మీపురం, మల్సూర్ తండా గ్రామాల సర్పంచ్‌లు ఓబుల సీతారామిరెడ్డి, మాలోతు కళ్యాణి, ఉప సర్పంచ్ ముత్తారెడ్డి, బాలశౌరి, రైతు సమన్వయ సమితి గ్రామ అధ్యక్షులు సంజీవరెడ్డి, పంచాయితీ సెక్రటరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# పంట నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి



**కల్లూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, కిసాన్ సెల్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్ ఆదేశల మేరకు కల్లూరు మండల కిసాన్ సెల్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల పరిధిలోని కప్పలబంధం, బత్తులపల్లి గ్రామాల్లోని మిరపతోట, వరి పైరులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిర్చి, వరి పంటలపై నల్లకోడు, వేరుకుళ్ళు తెగుళ్ళు పంటలకు ఆశించి రైతులు తీవ్రంగా నష్టపోయారు. అటువంటి రైతులను గుర్తించి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ అధ్యక్షుడు గోసు వెంకటకృష్ణ, రైతులు వేల్పుల కోటేశ్వరరావు, తేళ్ళూరి ఏసు, ఐలూరి నారాయణరెడ్డి, అబ్బురి కొండయ్య, గుగులోతు నాగులు, శీలం కృష్ణారెడ్డి, జంగా పిచ్చిరెడ్డి, లక్కిరెడ్డి తులశమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు....

### కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు



**కల్లూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**
ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు బాలబాలికలకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో విజయ హైస్కూల్ నందు పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపికలు నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టుగా వారిని ఖమ్మం జిల్లా జట్టు తరఫున ఈ పోటీలలో ప్రాతినిథ్యం వహించడానికి పంపనున్నారు. ఖమ్మం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు వేజళ్ళ సురేష్, ప్రధాన కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు, ఎంపికల నిర్వహణ కార్యదర్శి అమరేసి లింగయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం గడిపర్తి మాధవరావు, వ్యాయామ దర్శకులు తప్పెట లక్ష్మీనర్స య్య, వ్యాయామ ఉపాధ్యాయుడు పసుపులేటి వీరరాఘవయ్య, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు అభినందించి, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని అత్యంత ప్రతిభను కనబరచి, జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక అవడానికి కష్టపడాల్సి ందిగా అభినందించి, ఆశీర్వదించారు. అలాగే కల్లూరు గేమ్స్ కమిటి సభ్యులు, తోపుదు బండి ఫౌండేషన్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్కె. సాధిఖ్ అలి తోడ్పాటును అందిస్తున్నారు.

# కలక్టర్ వస్తున్నా అధికారులు అందుబాటులో ఉండరా...ఏం తమాషా చేస్తున్నారా..

## -మండల స్దాయి అధికారుల పై జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ తీవ్ర ఆగ్రహం
## -అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలక్టర్ వెల్లడి
## -సర్వీస్ సొసైటీ స్దలంను స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలక్టర్ ఆధేశం

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

కలక్టర్ వస్తున్నా అధికారులు అందుబాటులో ఉండరా, ఏం తమాషా చేస్తున్నారా అంటూ జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ అధికారుల తీరు పై మండి పడ్డారు. భక్తరామదాసు సర్వీస్ సొసైటీకి గ్రామ పంచాయతీ వారు ఇచ్చిన స్దలంను వెంటనే



స్వాధీనం చేసుకోవాలని ఆయన ఆధేశించారు. ఇచ్చిన అనుమతులను రద్దు చేయకపోతే గ్రామ పంచాయతీ కార్యదర్శి పై చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. గ్రామ పంచాయతీ స్దలాలను ప్రజల అవసరాల కోసం వాడుకోవాలే తప్ప వ్యక్తులకు, సొసైటీలకు ఇవ్వవద్దని ఆయన చెప్పారు. శుక్రవారం నేలకొండపలి ్లలోని భక్తరామదాసు ధ్యాన మందిరం, బౌద్దస్దూపం, స్దానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కంటి శిభిరంలను సందర్శించిన సమయంలో పలువురు మండల స్దాయి అధికారులు గైర్‌హాజర్ అవ్వడంతో జిల్లా కలక్టర్ పై విధంగా ఆగ్రహం వ్యక్తం చేసారు. స్దానిక బాలసముద్రం చెరువు, బౌద్దస్దూపం, భక్తరామదాసు ధ్యాన మందిరం, ఇక్కడి సింగారెడ్డిపాలెం మండల పరిషత్ ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల, కట్టలమ్మ చెరువులను ఆయన పరిశీలించారు. ప్రభుత్వ విధుల పట్ల కొందరు



అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుడటం పట్ల జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. అయిదేళ్ళు అవుతున్నా బాలసముద్రం చెరువు ఆధునీకరణ పనులు ఎందుకు పూర్తి చేయలేదంటూ ఎన్ఎస్‌పి డిఈ మన్మధరావును కలక్టర్ ప్రశ్నించారు. నువ్వు ప్రభుత్వ సర్వెంట్‌వా, లేక కాంట్రాక్టర్ సర్వెంట్‌వా అంటూ ఎన్ఎస్‌పి డిఈ పై ఆయన మండిపడ్డారు. నేను వచ్చిన కొద్ది రోజుల పాటు పనులు చేస్తారు, ఆతర్వాత ఆపుచేయడం ఏంటి తమాషాలు చేస్తున్నారా అంటూ కలక్టర్ వి.పి.గౌతమ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలక్టర్ సందర్శించినప్పుడు ఎంఇవో ఏక్కడ ఉన్నాడంటూ ఆయన ప్రశ్నించడంతో సెలవులో ఉనా ్నడంటూ ఓ ఉపాధ్యాయుడు చెప్పడంతో, కలక్టర్ వస్తున్నాడని తెలిసి ఎంఇవో సెలవు పెట్టాడా అంటూ ఆయన అసహనం వ్యక్తం చేసారు. కట్టలమ్మ చెరువు పై పందులు తిరగకుండా చేయాలని ఆయన సంభందిత అధికారులను ఆయన ఆధేశించారు. నేలకొండపల్లి గ్రామంలో ప్రధాన రహదారి పై కొత్తగా కట్టిన డివైడర్‌లు కూలిపోతున్నా ఆర్అండ్‌బి ఈఈ ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నారని కొందరు జిల్లా కలక్టర్‌కు ఫిర్యాదు చేసారు. బౌద్దస్దూపం వద్ద కొందురు ప్రభుత్వ స్దలంలో సాగు చేసుంటున్నట్లు పొందిన పాస్‌బుక్స్‌ను వెంటనే రద్దు చేయాలని జిల్లా కలక్టర్ మండల తహసీల్దార్‌ను ఆధేశించారు. గ్రామంలో ఏర్పాటు



చేసిన కంటి వెలుగు శిభిరాన్ని ఆయన పరిశీలించారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆధేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, ఎంపిపి వజ్జ రమ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఆర్అండ్‌బి ఈఈ శ్యామ్‌ప్రసాదు, జిల్లా టూరిజం అధికారి సుమన్‌చక్రవర్తి, నాచేపలి ్ల పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, నేలకొండపలి ్ల ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, ఇజిఎస్ ఏపివో ఆర్.సునీత, స్దానిక గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, ఎంపిటిసి బొడ్డు బొందయ్య, భక్తరామదాసు ధ్యాన మందిరం అర్చకుడు సౌమిత్రి రమేష్, భక్తరామదాసు విద్వత్ కళాపీటం అధ్యక్షుడు సాధు రాధాకృష్ణమూర్తి , సభ్యులు నంచర్ల దేవివరప్రసాదు, మన్నె కోటేశ్వరరావు తదితరులు

# వైరా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏం జరుగుతుంది?

## కార్యాలయానికి వచ్చిన వారిపై చిందులేస్తున్న అధికారి

*వైరా, ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*

వైరా సబ్ రిజిస్ట్రార్ కారానయలయంలో ఏం జరుగుతుంది? రిజిస్ట్రేషన్‌ల కోసం కార్యాలయానికి వచ్చిన వారిపై ఆ అధికారి చిందులేస్తున్నాడు. ప్రజలకు ప్రతీ విషయంలో సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికారులదే. అలాంటి బాధ్యతను మరిచి నేను చెప్పిందే వేదం, నేను గతంలో కూడా ఇక్కడ పనిచేశాను.



నన్ను ఎవరూ ఏమి చేయలేరని అధికారి నోటమాట రావడం ఇప్పుడు ప్రజల్లో తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మ్యారేజ్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ కోసం అక్కడికి వెళ్లిన వారిపై బాధ్యత గల అధికారిగా ఉండటం, వారిపై చిందులేని గొడవకు దిగడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి పనైనా నేనే చేస్తాను, నన్నెవరు ఏమి చేయలేరంటూ కొంతమంది రిజిస్ట్రేషన్ డాక్యుమెంటరీ వారితో లోపాయకార ఒప్పదంగా పెట్టుకొని సరికొత్త దందా లేపుతున్నారని ఆరోపణ వినిపిస్తున్నాయి. ఏదీ ఏమైనా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో గడిచిన వారం పది రోజుల నుండి ప్రజల్లో అధికారుల తీరు పట్ల విమర్శలు వినిపిస్తున్నాయి.

## నీడనిచ్చే చెట్టును నరికిన వ్యాపార యజమాని

*వైరా, ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు జాతీయ రహదారిపై పచ్చని చెట్లను ఓ వ్యాపార సముదాయ యజమాని అడ్డంగా ఉందని నరుకు తుండగా పత్రికా విలేకరులు అక్కడికి వెళ్లడంతో నిలిపివే శారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆ చెట్టుపై కొన్ని వేల మంది సేదతీరారు. బడుగు, బలహీన వార్గల వారు చిన్నపాటి వ్యాపారాలను సైతం నిర్వహించారు. వ్యాపార సముదాయం యజమాని చెట్టును నరకడం పట్ల పలువురు సరికాదన్నారు. ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు.

## రెడ్యాపై ఆరోపణలు చెస్తే సూర్యునిపై ఉమ్మేసినట్లే

*డోర్నకల్,ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*

ఇటీవల హాథ్ సె హాథ్ యాత్ర పేరుతో కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అనుముల రేవంత్‌రెడ్డి డోర్నకల్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా సీనియర్ శాసనసభ్యులు, మాజీ మంత్రి డి ఎస్ రెడ్యానాయక్‌పై అనుచిత వ్యాఖ్యలు చెయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎంపిపి డి ఎస్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులతో కలసి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రెడ్యానాయక్ కుటుంబ సభ్యులు అక్రమవ్యాపారాలు చెస్తూ అక్రమ సంపదను కుడబెట్టుకున్నారని నిరూపిస్తే రాజీనామలు చెస్తామని ఒకవేళ నిరూపిపంచకపోతే రేవంత్‌రెడ్డి ముక్కునెలకు రాయాలన్నారు. సర్పంచ్‌స్థాయి నుండి సమితి అధ్యక్షులుగా, ఆరుసార్లు ఎమ్మెల్యేగా ప్రజల దీవెనలతో ఎన్నికవుతూ నిత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ మచ్చలేని రెడ్యానాయక్‌పై చిల్లర ఆరోపణలు చెయడం సహించం అన్నారు. కాంగ్రెస్‌పార్టీలోనే నీకు వ్యతిరేకంగా నాయకులు ఉన్నారన్న సంగతి మర్చిపోయావా అని అంతేగాకుండా ఎంపి, జిల్లా పార్టీ అధ్యక్షు రాలు మాలోతు కవితపై చేసిన ఆరోపణలను కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.




## వైద్యం అందక గుండె పోటుకు గురై రోగి మృతి

### -సామాజిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో లేని వైద్యులు

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*



నేలకొండపలి ్ల లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంకు శుక్రవారం గుండె పోటుకు గురైన ఒక వ్యక్తిని బంధువులు తీసుకురాగా హాస్పిటల్‌లో వైద్యులు అందుబాటులో లేక మృతి చెందాడని మృతుడి బంధువులు ఆరోపించారు. కోనాయిగూడెం గ్రామంకు చెందిన గోరెంట్ల భద్రయ్య (55)కు ఆకస్మికంగా గుండె పోటు రావడంతో ఇక్కడి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం బంధువులు తీసుకురాగా, హాస్పిటల్ ఉన్న ఒకే ఒక వైద్యాధికారి మధ్యాహ్నం విధులను నుంచి వెళ్ళి పోయారని వారు చెప్పారు. హాస్పిటల్‌లో విధులలో ఉన్న నర్సు గుండె పోటుకు గురైన భద్రయ్యకు వైద్యం చేయలేని పరిస్దితిలో ఉందని వారు చెప్పారు. హాస్పిటల్‌లో వైద్యుడు లేక వైద్యం చేయలేని పరిస్దితి నెలకొని ఉందని వారు ఆవేదన చెందారు. గుండె పోటుకు గురైన గోరెంట్ల భద్రయ్యను హుటాహుటిన బంధువులు వైద్యం నిమిత్తం ఖమ్మంకు తీసుకు వెళ్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడని బంధువులు తెలిపారు. మండల కేంద్రంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం నందు ఆపదలో ఉన్న పేద ప్రజలకు వైద్యం అందించే పరిస్దితి లేదని, దీని పై జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి వెంటనే తగిన చర్యలు చేపట్టాలని స్దానిక ప్రజలు, మృతుడి బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్దులు బాగా చదివి ఉన్నత స్దాయికి ఎదగాలి

*నేలకొండపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*



విద్యార్దులు బాగా చదివి ఉన్నత స్దాయికి ఎదగాలని నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్.శాస్త్రి వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్దుల ఫేర్‌వెల్ పార్టీ ఘనంగా జరిగింది. విద్యార్దినీ, విద్యార్దులు చేసిన డ్యాన్స్‌లు అందరిని అరించాయి. ఈ సందర్బంగా ఆటల పోటీలలో విజేతయిన విద్యార్దినీ, విద్యార్దులకు ఆకళాశాల ప్రిన్స్‌పాల్ ఎస్.ఎస్.ఎన్.శాస్త్రి, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్.అమోస్ బహుమతులను అందచేసారు. అలాగే. కళాశాల అధ్యాపకులకు విద్యార్దులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సత్యనారాయణరెడ్డి, గురవయ్య, సూర్యప్రకాష్, ప్రమోదు, రమాదేవి, భాస్కర్, హెన, తిలక్, ప్రియాంక, కళ్యాణి, అరుణ, నాగశ్రీ, రవి, శివ, బాలకృష్ణ, లక్ష్మణ్, భోదనేతర సిబ్బబంది పాషా, లక్ష్మీ, వెంకటనారాయణ, విద్యార్దినీ, విద్యార్దులు పాల్గొన్నారు.

## తహాశీల్దార్‌కు జర్నలిస్టుల వినతి

*వైరా, ఫిబ్రవరి10,ప్రభాతవార్త:*



వైరా నియోజకవర్గంలో జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని రెండో రోజు కొనసాగుతున్న రిలే దీక్ష శిబిరానికి చేరుకున్న వైరా తహాశీల్దార్ అరుణకి జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు.

# తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

## ప్రజల్లో మార్పు తీసుకొచ్చేందుకే పాదయాత్ర

**ఉచిత విద్యుత్ హామీ గాలికి వదిలేసిన కేసీఆర్ సర్కార్**

**ఏసీడి చార్జీలను రద్దు చేయకపోతే విద్యుత్ సౌదాను ముట్టడిస్తాం...**

**విలేకరుల సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు రేవవంత్‌రెడ్డి**

కామేపల్లి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ః

ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం లచ్చతండాలో హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి శుక్రవారం ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.... మహాబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఇల్లందు కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. ఖమ్మం జిల్లా నాయకులందరూ ఘన స్వాగతం పలికారు. ఈ యాత్ర తెలంగాణ ప్రజల జీవితాలలో మార్పు తీసుకురావాలని కోరారు. భట్టి విక్రమార్క శాసన సభ సమావేశాలు జరుగుతున్నందున రాలేకపోయారు. వారి ఆదేశాల మేరకు జిల్లా నాయకత్వంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, రాంరెడ్డి దామోదర్‌రెడ్డిలు ఈ ప్రాంతంలో ప్రజలకు ఎన్నో సేవలు చేశారన్నారు. రామ్‌రెడ్డి వెంకట్‌రెడ్డి వారి తుదిశ్వాస వరకు పార్టీ కోసం పనిచేశారు. ఇల్లందు నియోజకవర్గంలో వారు పార్టీ గెలుపు కోసం ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం 9సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా చంద్రశేఖర్‌రావుని మట్టి కల్పించడానికి ప్రజలు పూనుకున్నారు. రూ. 5లోలు కోట్లు అప్పులు తీసుకొచ్చింర్రు ఈ పదేళ్ళలో ఒక్కొక్క నియోజకవర్గానికి కనీసం రూ. 20 వేల కోట్లు రావాలి...? వచ్చాయా...? రైతులకు రుణమాఫీ చేస్తామని చేయలేదని, వారి భూములు కోల్పోయే పరిస్దితికి వచ్చారని, కాంగ్రెస్ పార్టీ ఫీజు రియంబెర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టింది. దాని నీరుగారిచే ప్రయత్నం జరుగుతుంది. శుక్రవారం రూ. 5కోట్లు ఫీజు బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. ఆరోగ్య శ్రీ పథకాన్ని సైతం నీరుగార్చే ప్రయత్నం జరుగుతుంద.ఇ రూ. 8కోట్లు ఆరోగ్యశ్రీ పథకానికి బకాయి పడ్డారు. 2003 కంటే ముందు ఏ విధమైన విద్యుత్ కోతలు మళ్ళీ విద్యుత్ సంక్షోభం రాష్ట్రం ఎదుర్కొబోతోంది. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ అందించారు. ఈనాడు 24గంటల విద్యుత్ అంటున్నారు... తప్పా ఏ మోటార్లకి కరెంటు అందటం లేదు. ప్రైవేట్ విద్యుత్ సంస్థల నుండి రూ. 14, 15లకు విద్యుత్ కొనుగోలు చేసి అందులో 50శ్శాతం కమిషన్ ద్వారా లబ్ది పొందుతున్నారు. 2014 నుండి ఈ రోజు వరకు ఎన్నికల ప్రణాళికలో భాగంగా 24గంటల ఉచిత విద్యుత్ అని చెప్పేసి చెప్తున్నారు. రూ. 20వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మొండి బకాయిగా రూ. 60వేల కోట్లు అప్పుగా మారింది. విద్యుత్ సంస్థలు వ్యవస్దలు దివాలా తీస్తున్నాయి. ఏ బ్యాంకు ఈ సంస్థలకు అప్పు ఇవ్వడం లేదు. ప్రభుత్వం సరైన పద్దతుల్లో నిర్వహించలేకపోవడం వల్ల రూ. 60వేల కోట్లు అప్పుల్లోకి పోయింది. విద్యుత్ సంస్థ చంద్రశేఖర్‌రావు యొక్క ధన దాహంతో రూ. వేల కోట్లు కోల్లగొట్టాలని విద్యుత్ వ్యాపారం చేస్తున్నారు. రూ. 2.25పైసలకే కేంద్ర విద్యుత్ సంస్థలు ఇస్తుంటే కేవలం కమిషన్‌ల కోసమే ప్రభ/త్వ రంగ సంస్థల దగ్గర విద్యుత్ కొనుగోలు చేయకపోవడంతో రూ. 60వేల కోట్లు విద్యుత్ సంస్థలకు బకాయి పడింది. ఆంధ్రప్రదేశ్ ప్రభ/త్వం నుండి కూడా విద్యుత్ కొనుగొనే అవకాశం ఉన్న కమిషన్‌లు రావనే ఉద్దేశ్యంతో జీవీకెలు జీఎంఆర్‌లు మై హోంలో తను నమ్మిన బంట్ల దగ్గర కొనుగోలు చేసి ఈ రోజు వాళ్ళకు రూ. వేలకోట్లు కట్టబెట్టి ట్రాన్స్‌కో లను సంస్థలన్ని కొనుగోలు చేశారు. చత్తీష్‌గడ్ నుంచి వెయ్యి మెగా హోటల్ విద్యుత్ కొనుగోలు ఒప్పందంలో విద్యుత్ భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు రూ. 30వేల కోట్లు తోటి సరైన సమయంలో చేయకపోవడం వల్ల రూ. వెయ్యి కోట్లకు పెరిగింది. గుజరాత్ కంపెనీతో రూ. 10వేలు కోట్లు డీల్ కుదిరించుకొని తుప్పుపెట్టిన టెక్నాలన్నీ తీసుకొచ్చింది. యాదాద్రి పవర్ ప్రాజెక్టు రూ. 4వేల మెగా వాట్లు రూ. 35వేల కోట్లు బ్యాంకు రుణం తీసుకుంది. టెండర్ ఇవ్వకుండా బీహెచనఇఎల్‌కి నామినేట్ పద్దతిలో ఇచ్చింది. బీఎస్సీ నుండి సీవిల్ వర్క్ సొంత మనుష/లకు కాంట్రాక్టర్లకు ఇచ్చి వేల కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడ్డారు. జార్జండ్ ప్రభుత్వం 4మెగావాట్లకు ఉత్తత్తికి రూ. 35వేల కోట్లు టెండర్లు బీహెచ్‌ఇఎల్‌కి కట్టబెట్టింది. మళ్ళీ బీఎస్ఎన్ఎల్ నుంచి కాంట్రాక్టు పద్దతిలో సొంత వారికి కట్టబెట్టింది. బీఎస్ఎల్ నుంచి ఎన్ని రూ. వేల కోట్లు వెనక్కి ప్రైవేట్ వ్యక్తులకి ఇచ్చారు. చర్చ జరగాలన్నారు. నల్గొండ జిల్లాలో యాదాద్రి పవరర్ ప్రాజెక్టు మొదలైంది. ఈ నేటికి పూర్తి కాలేదు. ఉమ్మడి రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ నుండి జంతువులకు నియమించాల్సిన వారిని పోయి వారి సొంత మనిషిని ప్రబాకర్‌కి కట్టబెట్టడం, పదవి విరమణ చేసిన వారిని పట్టుకొచ్చి ప్రభాకర్‌రావును ట్రాన్స్‌కో జన్మకు సీఎండీగా నియమించారు. చంద్రశేఖర్‌రావు రూ. వేల కోట్లు దోచుకోవడానికి ప్రభాకర్‌రావు నియమించారు. ఈ రూ. వేల కోట్లు దోచుకోవడంతో రైతులకు అందుబాటులో కరెంట్ లేకపోతున్నాయి. ఏందిరా...? విద్యుత్ కోతలను ఎదుర్కొంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కోరుతుంది. 2014నుండి ఇప్పటివరకు విద్యుత్ కొనుగోలుపై తక్షణమే విచారణకు ఆదేశించాలి. రూ. 45వేల కోట్లు జెన్‌కోకు అప్పులు మోపినందుకు విచారణ జరగాలని, రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ. 20వేల కోట్లు బకాయి పడ్డది. బకాయి తక్షణమే చెల్లించాలని, వ్యవసాయ విద్యుత్‌కు బకాయి పడ్డ విద్యుత్ చార్జీలను ఏసీడీ చార్జీలు పేరుతో ఈ రూ. 20వేల కోట్లు ప్రజలపై మోపుతున్నారు. ఎవ్వరు ఏసీడీ చార్జీలు కట్టొద్దు... కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేస్తుంది. చలామంది పేదలకు భూమిలేదు. భూమిలేని పేదల మీద కూడా ఈ ఏసీడీ భారాన్ని మోపుతున్నారు. ఇది ప్రజలు ఎవ్వరు కట్టొద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. 20సంవత్సరాల తర్వాత మళ్ళీ విద్యుత్ సంక్షోభంలోనే ఉంది. కాంగ్రెస్ శ్రేణులకు విజ్ఞప్తి చేస్తున్నా... ఈఆర్సీపీ కచ్చింతంగా విడుదల చేయాల్సిందే. తొందరో సరైన నిర్ణయం తీసుకోకపోతే విద్యుత్ సౌద ముట్టడి ఈఆర్సీ ముట్టడి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ చేపడుతుంది. రోడ్లపై నిరసన చెప్తుంది. సబ్ స్టేషన్ ముట్టడి ఉంటుంది. జనవరి 1, 2024లో కొత్త సంవత్సరంలో కొత్త ప్రభుత్వం కాంగ్రెష్ ప్రభుత్వం ఉంటుంది. ఇక ఉన్నది... 9నెలలే అన్ని రకాల విచారణలు అధికారులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఈ అప్పుల్లో ఇరుక్కోవడానికి ముగ్గురే కారణం. దీని వెనకాల చంద్రశేఖర్‌రావు దోపీడీ లబ్దిదారులు హారీష్‌రావు, చంద్రశేఖర్‌రావు, కవితారావు ఖమ్మం జిల్లాలో కొచ్చిన నేను కమ్యూనిస్టులు ఒకటే చెబుతున్నా. మీరు దోపీడీదారుల పక్షాన ఉంటారా... మా పక్షాన ఉంటారా...? ఆనాడు విద్యుత్ ఉద్యమం ఎత్తిన లేవడానికి మీ కారణం... మీరు కారణంగా ఆనాటి మీ కార్యకర్తలు బలి కాలేదా.... మిత్రులు వీరభద్రంని సాంబశివునికి ఎర్రజెండా నాయకులు పేదల కోసం అండగా నిలబడ్డాడు. ఈ రోజు సంక్షోభంలో ఈ దోపీడీలో ప్రభుత్వంలో మీరు ఎందుకు మీ జెండాలని కలపట్లేదు. ఈ విద్యుత్ ఉద్యమంలో కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్‌తో కలిసి పనిచేయాల్సిందిగా టీపీసీసీ అధ్యక్షుడిగా నేను మిమ్మల్ని కోరుతున్నాను. దోపీడీ దారుణ పక్కన నిలబడడం మీకు అంతకన్నా మంచిది కాదని మా కమ్యూనిస్టు సోదరులకు విజ్ఞప్తి చేస్తున్నారు. తారక రామారావు, రేవంత్‌రెడ్డి ఆస్తుల మీద హైకోర్టు సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరపాలని నేను లేఖ రాస్తా...? మీరు సిద్దమా..? పారదర్శకమైన పరిపాలన ఉన్నప్పుడు సమాచారం ఇవ్వడానికి మీకు అంత ఇబ్బంది ఏంటీ...? 111జీవో ద్వారా దొడ్డిదారిన భారీగా లబ్దిపొందారు. కేటీఆర్ శాఖల్లో ఉన్న 11జావో పరిధిలో వట్టి నాగులపల్లి గ్రమంలో హైకోర్టు నుండి వెయ్యి ఎకరాలకు మినహాయింపు తీసుకొచ్చారు. అందులో మీరు వేసిన నివేదికలు మీరు ప్రస్తావించిన జవహార్ కమిటీ రిపోర్ట్ అన్ని అబద్దలు తప్పుడు వివరాలు కోర్టుకు అందించి ఓటును తప్పుదోవ పట్టించి దాదాపు రూ. కోట్లు వసూలు చేసి రూ. కోట్లు దోచుకున్నారు. ఈ కుంభకోణం ఉన్న రాజులు రావులు తేలాలి. ఈ కుంభకోణంలో జరిగిన లావాదేవిలపై పూర్తి విచారణ సెట్టింగ్ జడ్జీతో జరిపించాలి... అరవిందు కుమార్ ఐఏఎస్ ఆఫీసర్ ఏలా విచారణ జరిపారు. తెలవాలి.. మీరు నీతిమంతులు అయితే ఇద్దరం విచారణ కోరుకుందాం...! ప్రజా కోర్టు ముందు హాజరకు నేను సిద్దంగా ఉన్న సిట్టింగ్ జడ్జి విచారణ ఎదరుకోవడానికి కూడా సిద్దమైన సవాలు విసిరారు.



# 101 బిందెలతో అమ్మవారికి నిండు స్నానం

**-ముత్యాలమ్మ జాతరలో ఐదవ రోజు పవిత్ర జలాలు తీసుకువచ్చిన మహిళలు**

**-మహిళలకు అమ్మవారి తాంబూలాలు అందించిన ఆలయ కమిటీ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :


శ్రీముత్యాలమ్మ అమ్మవారి జాతరలో ఐదవ రోజు అమ్మవారికి 101 బిందెల పవిత్ర జలాలతో నిండు స్నానాన్ని చేయించారు. దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామ దేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారి 22వ జాతర ఈ నెల 6న ప్రారంభమైంది. 9 రోజుల పాటు నిర్వహించే ఈ జాతరలో అమ్మవారిని ప్రతి రోజు నూతన పట్టు వస్త్రములు, పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో జాతర 5వ రోజు శుక్రవారం దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ఆడపడుచులు పుణ్య స్నానాలు ఆచరించి తమ ఇంటి వద్ద నుండి పవిత్ర జలాలను బిందెలతో అమ్మవారి దేవాలయంకు తీసుకుని వెళ్ళి దేవాలయం ప్రక్కనే వెలసి ఉన్న రావి, వేపచెట్టు ఉన్న ప్రాంతంలో అమ్మవారి ప్రతిరూపానికి నిండు స్నానాన్ని చేయించారు. ఉదయం 8 గంటల నుండి 9 గంటల ప్రాంతంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి పుణ్యస్నానం ఆచరించేందుకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయానికి వచ్చిన మహిళలకు ఆలయ కమిటీ ఆద్వర్యంలో అమ్మవారి దేవాలయం తరుపున తాంబూలాలు (పసుపు, కుంకుమ,



ప్రసాదం, జాకెట్టు)ను అందించారు. దేవాలయానికి వచ్చిన మహిళలు, భక్తులు రావి, వేపచెట్టు ఉన్న ప్రాంతంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర 5వ రోజు చుట్టుపక్కల ప్రాంతానికి చెందిన అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. దేవాలయం ప్రాంగణం వద్ద నిర్వహించిన ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా రాత్రి 8 గంటలకు తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి వారిచే నిర్వహించిన సతీ సినీ ఆర్కెస్ట్రా ప్రేక్షకులను అలరించింది.

**-శనివారం ప్రేమ్‌కుమార్ ఆర్ట్ సాంస్కృతిక కార్యక్రమం**

ఉభయ రాష్ట్రాలలో పేరుగాంచిన సూపర్ డూపర్స్ ప్రేమ్‌కుమార్ ఆర్ట్స్ వారిచే శనివారం రాత్రి సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ చుక్కా గణేష్‌రెడ్డి తెలిపారు. ఉభయ రాష్ట్రాలలో ప్రసిద్ధి గాంచిన టీవీ సినీ ఆర్టిస్టులచే ఆర్గనైజర్ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లా మాత్తేరు వారిచే ప్రేమ్‌కుమార్ ఆర్ట్ సినీ సూపర్‌డూపర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకించి విజయవంతం చేయాలని ప్రేక్షకులకు విజ్ఞప్తి చేశారు.



# 16న జాబ్‌మేళా

**-ఐటిడిఏ పీవో గౌతమ్ పోట్రు**

భద్రాచలం, ప్రభాతవార్త :

ఐటిడిఏ భద్రాచలం ఆధ్వర్యంలో ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం జిల్లాల పరిధిలో గల గిరిజన నిరుద్యోగ, యువత పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, బి ఫార్మసీ, ఐటిఐ, డిప్లొమా, బిటెక్ చదివి 18 సంవత్సరముల నుండి 30 సంవత్సరములు వయసు గల నిరుద్యోగ గిరిజన యువతకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించే నిమిత్తం ఈనెల 16న జాబ్ మేళా నిర్వహిస్తున్నాట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తిగల నిరుద్యోగ యువత విద్యార్హత పత్రాలు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ జిరాక్స్, సర్టిఫికెట్లుతో 16వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటీడీఏ భద్రాచలం ప్రాంగణంలో యువజన శిక్షణ కేంద్రం నందు ఇంటర్వ్యూకు హాజరు కాగలరని, పూర్తి సమాచారం కొరకు 814384096 ఫోన్ నెంబర్‌ను సంప్రదింఇ వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.